తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
శుక్రవారం
8 మార్చి 2024
సంపుటి : 01
సంచిక : 280
పేజీలు : 8
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## ధరణి సమస్యలకు ప్రత్యేక ప్రాధాన్యత

-స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కారానికి కృషి
-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



'ధరణి' సమస్యలు పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని ఆక్షేపించారు. 2,46,536 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా.. వాటి పరిష్కారం కోసం ఈ నెల 1 నుంచి తహసీల్దార్ స్థాయిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ స్థాయిలో 76,382 దరఖాస్తులు పరిష్కరించినట్లు వెల్లడించారు. ఈ మేరకు మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. రోజుకు 15 వేలకు పైగా దరఖాస్తులు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా పెండింగ్ మ్యూటేషన్ సంబంధించి 15,070 దరఖాస్తుల్లో 5,471 వరకు పరిష్కరించామని వివరించారు.

-మిగతా 2 లో

# యువత పై హామీల జల్లు



- దూకుడు పెంచిన కాంగ్రెస్
- యువతను ఆకట్టుకునేల హామీల ప్రకటన
- మొదటి హామీగా ఉద్యోగాల భర్తీపైనే సంతకం అన్న రాహుల్ గాంధీ
- మోదీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదు..
- యువతకు 5 ఎన్నికల హామీలు ప్రకటించిన రాహుల్

తరంగాలు-జైపూర్, :

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో కాంగ్రెస్ దూకుడు పెంచింది. దేశవ్యాప్తంగా యువతను ఆకట్టుకునే హామీలను ప్రకటిస్తోంది. కాంగ్రెస్ పార్టీ లీడర్ రాహుల్ గాంధీ గురువారం యువతకు 5 ఎన్నికల హామీలు ప్రకటించారు. రాజస్థాన్ లో బన్వారాలో సాగుతున్న భారత్ జోడో యాత్రలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తో కలిసి యువతపై హామీల ఝల్లు కురిపించారు. దేశవ్యాప్తంగా మొత్తం 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు మేం గుర్తించాం.. పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే.. మొదటి హామీగా ఉద్యోగాల భర్తీపైనే సంతకం ఉంటుందని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ వర్గాలతో 90 శాతం ఉద్యోగాలను నింపుతామని ప్రకటించారు. రెండో హామీగా ..రైట్ టు అప్రెంటిషిప్..గతంలో కాంగ్రెస్ హయాంలో ఉపాధి హక్కుగా ఉపాధి హామీ పథకం తెచ్చాం..అదే తరహాలో ఇప్పుడు యువతకోసం రైట్ టు అప్రెంటిషిప్ కల్పిస్తామని హామీ ఇచ్చారు రాహుల్ గాంధీ. ప్రతి గ్రాడ్యుయేట్ లేదా డిఎ÷-లోమా హెల్డర్ ఈ హక్కుకు అర్హులు అని ప్రకటించారు. ప్రతి గ్రాడ్యుయేట్, డిఎ÷-లోమా హోల్డర్ ప్రైవేట్ కంపెనీ లేదా ప్రభుత్వ కార్యాలయాల్లో ఏడాది పాటు అప్రెంటీస్ షిప్ పొందుతారని దీనికి రూ. 1 లక్ష ఇస్తామని చెప్పారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది యువతకు సహాయం చేస్తుందన్నారు రాహుల్

-మిగతా 2 లో



## మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలించిన ఎన్‌డీఎస్‌ఏ బృందం

హైదరాబాద్,మార్చి7: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మూడు బ్యారేజీలను పరిశీలించేందుకు వచ్చిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నిపుణుల బృందం రంగంలోకి దిగింది. బుధవారం రాత్రి హనుమకొండలో బస చేసిన అధికారుల బృందం గురువారం ఉదయాన్నే మేడిగడ్డ బ్యారేజీ వద్దకు వెళ్లింది. చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బృందం మొదటగా ఎల్ అండ్ టీ గెస్ట్‌హౌస్‌లో అధికారులతో భేటీ అయ్యారు. ఆ తర్వాత బ్యారేజీ వద్ద ఏడో బ్లాక్‌లో కుంగిపోయిన ప్రాంతం.. దిగువ భాగంలో ఏర్పడిన

-మిగతా 2 లో

# మానవ బాంబులు పక్కనే ఉన్నాయ్

- వారే నిన్ను ఖతం చేస్తారు జాగ్రత్త
- రేవంత్ వ్యాఖ్యలు నీచంగా ఉన్నాయి
- కాళేశ్వరం రిపేర్ చేయకుండా డ్రామాలు
- కరీంనగర్ బిఆర్ఎస్ సభలో కెటిఆర్ విమర్శలు



తరంగాలు-కరీంనగర్,

మానవ బాంబులు ఎక్కడో లేరు.. రేవంత్ రెడ్డి పక్కనే ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఖమ్మం, నల్లగొండ మానవ బాంబులే రేవంత్‌ను ఖతం చేస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగిం చారు. నిన్న గాక మొన్న మోదీ తెలంగాణకు వచ్చారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు మరోచోట పర్యటించి, ఒకట్రెండు కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి వెళ్లిపోయారు. ఆ సందర్భంగా రేవంత్ మాట్లాడిన మాటలు, నిన్న కూడా పాలమూరులో మాట్లాడిన మాటలు వినే ఉంటారు. మూడు నెలలుగా ఆయన మాటలు గమనిస్తూనే ఉన్నారు. ఆవేశంతో ఊగిపోతూ నోటికొచ్చిన మాటలు మాట్లాడుతున్నారు. అధికారంలో ఉండి ఫ్రస్టేషన్‌కు గురవుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.నేను జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నా. పిచ్చిపచ్చిగా మాట్లాడితే.. గొంతు కొస్తా.. కడుపు చింపుతా..

-మిగతా 2 లో

## ప్రతిపక్షాలకు ఓటు వేస్తే పులిని ఇంట్లో పెట్టుకున్నట్లే

- టీడీపీ, జనసేన కూటమి మేనిఫెస్టోను నమ్మి మోసపోవద్దు
- ఏపీ సీఎం జగన్



తరంగాలు-అనకాపల్లి :

టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేశారు. అనకాపల్లిలో నిర్వహించి చూయూత బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ... చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు వీరిద్దరి పేర్లు చెబితే ఏం గుర్తుకొస్తుంది అంటూ ప్రశ్నించారు. "చంద్రబాబు పేరు చెబితే ఆయన మోసాలు.. పవన్ కల్యాణ్ పేరు చెబితే వివాహ వ్యవస్థకే కళంకం. కార్లను మార్చినట్టు భార్యలను మార్చుతారు. 2014లో వీరిద్దరి మేనిఫెస్టోలో ఏం చెప్పారు. 2014లో పొదుపు సంఘాల రుణాలు రద్దు చేస్తామని వాగ్దానం చేశారు. ఆడబిడ్డ పుట్టిన వెంటనే రూ.25వేలు బ్యాంక్ డిపాజిట్ చేస్తామన్నారు. దీనికి మహాలక్ష్మి అని అమ్మవారి పేరు కూడా పెట్టారు. కానీ, వారు ఇచ్చిన హామీలను మాత్రం

-మిగతా 2 లో



## రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం సింహాల్లా పోరాడాల్సిందే

- రాష్ట్రం విడిపోయి పదేళ్లు అవుతున్నా హోదా రాలేదు
- సింహాల మాదిరిగా ఉద్యమించాల్సిన సమయం వచ్చింది
- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం పోరాటం చేస్తానని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించారు. రాష్ట్రం విడిపోయి పదేళ్లు అవుతున్నా హోదా రాలేదన్నారు. పదేళ్ల నుంచి ఆంధ్రవారిని అధికార పార్టీలు గొర్రెలను చేశారని షర్మిల ధ్వజమెత్తారు. హోదా

-మిగతా 2 లో

## తెలంగాణలో బీజేపీకి అనుకూలంగా వాతావరణం

-17సీట్లు గెల్చుకునేలా సన్నద్ధం కావాలి
-పార్టీ శ్రేణులతో బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి



హైదరాబాద్,మార్చి7: పార్లమెంట్ ఎన్నికల కోసం పార్టీ యంత్రాంగం సిద్ధం కావాలని బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణలో బీజేపీకి మంచి వాతావరణం ఉందన్నారు. అనుకూల వాతావరణాన్ని బీజేపీకి మరింత సానుకూలంగా మార్చుకోవాలని కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. పెండింగ్ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై చర్చ నిర్వహిస్తున్నారు. ఈనెల 12న

-మిగతా 2 లో

## వందరోజుల్లోనే ఎలివేటెడ్ కారిడార్‌కు మోక్షం

- కాంగ్రెస్ వంద రోజుల్లోనే సాధించింది
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

తరంగాలు-హైదరాబాద్,



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వంద రోజుల్లోనే రాజీవ్ రహదారి ఎలివేటెడ్ ఎలివేటర్ కారిడార్‌కి మోక్షం లభించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురువారం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ...అల్వాల్ ప్రాంతం నుంచి కరీంనగర్, ఆదిలాబాద్ వైపు వెళ్లే వాహనాలకు లక్షలాది ప్రజలకు సౌకర్యవంతంగా ఉండటానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కారిడార్‌కి గురువారం శంకుస్థాపన చేశారని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు వారి గమ్యస్థానం నుంచి ఇక్కడికి రావడం ఒక ఎత్తయితే.. ఇక్కడి నుంచి సిటీలోకి వెళ్లడానికి అంతే సమయం పట్టే పరిస్థితి ఉండేదని చెప్పారు. ఈ రోడ్డు గత 30 - 40

-మిగతా 2 లో

## యువతపై హామీల జల్లు



(మొదటి తరువాయి)

గాంధీ. ఇక మూడో హామీగా.. పేపర్ లీక్ లు కాకుండా పరీక్షల నిర్వహణకు ప్రామాణికమైన చట్టం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ చట్టం కింద ప్రైవేట్ కంపెనీలకు ఔట్ సోర్సింగ్ ఉండదన్నారు. నాల్గో హామీగా రాజస్థాన్ లోని అశోక్ గెహ్లాట్ ప్రభుత్వం ఆమోదించిన గిగ్ వర్కర్ల చట్టాన్ని జాతీయ స్థాయిలో అమలు చేస్తామన్నారు రాహుల్ గాంధీ. ఈ చట్టం ద్వారా గిగ్ వర్కర్లకు నిర్దిష్ట హక్కులను కల్పిస్తుందన్నారు. అంటే రాష్ట్రంలో ఉపాధి, నమోదు, సాధారణ నిర్దిష్ట సామాజిక భద్రతా పథకాలకు అందేలా చేస్తుందన్నారు. ఇక ఐదో హామీగా 'యువ రోష్నీ పథకం'.. ప్రధాని మోదీ ప్రభుత్వం స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియాతో కేవలం ఇద్దరు ముగ్గురు బిలియనీర్లు మాత్రమే లబ్ది పొందారు.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే యువ రోష్నీ పథకం కింద స్టార్టప్ ఫండ్ రూ. 5వేల కోట్లు కేటాయిస్తామన్నారు. ఈ నిధి ప్రతి జిల్లాలో అందుబాటులో ఉంటుందన్నారు. 2022-23 లో తాను చేసిన భారత జోడో యాత్రలో అతిపెద్ద సమస్య నిరుద్యోగం అని నిరుద్యోగం, పేపర్ లీక్ ల గురించి యువత తనకు ఫిర్యాదు చేశారని యువత సమస్యలు తీర్చడమే లక్ష్యంగా తాము ముందుకెళతామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రకటించారు.

## ధరణి సమస్యలకు ప్రత్యేక ప్రాధాన్యత

(మొదటి తరువాయి)

కోర్టు కేసులకు సంబంధించి 27,672 దరఖాస్తుల్లో 9,883 వరకు పరిష్కరించామన్నారు. ఇప్పటివరకు జరిగిన స్పెషల్ డ్రైవ్ పక్రియలో రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేసి సమస్యలను పరిష్కరించడం పట్ల మంత్రి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లోనూ ఇదే స్ఫూర్తి కొనసాగించాలని ఆకాంక్షించారు.

## మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలించిన ఎన్‌డీఎస్‌ఏ బృందం

(మొదటి తరువాయి)

పగుళ్లను క్షుణ్నంగా పరిశీలించారు. గేట్ల సామర్థ్యం, కుంగుబాటుకు కారణాలవే పూర్తిగా అధ్యయనం చేయనుంది. ఇక్కడ పరిశీలన పూర్తి అయిన తర్వాత మధ్యాహ్నం అన్నారం, సుందిళ్ల బ్యారేజీలనూ కమిటీ పరిశీలించనుంది. పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని ఈ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నెలల గడువు విధించింది.

## వందరోజుల్లోనే ఎలివేటెడ్ కారిడార్‌కు మోక్షం

(మొదటి తరువాయి)

సంవత్సరాలుగా మిలట్రీ కంటోన్మెంట్, ప్రభుత్వానికి మధ్య ఈ రోడ్డు నలుగుతున్నదని చెప్పారు. మిలటరీ ల్యాండ్స్‌ను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లియర్ చేశారని తెలిపారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఈ రోడ్డుకు మోక్షం కలుగుతుందని భావించామని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ కారిడార్ నిర్మిస్తున్నామని తెలిపారు. ఇది పూర్తయితే సమయాన్ని పూర్తిగా తగ్గించవచ్చని అన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యను ముఖ్యమంత్రి పరిష్కరిస్తున్నారని చెప్పారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ ఎలివేటర్ కారిడార్‌కి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అందుకు సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఆర్ అండ్‌బీ, జీహెచ్‌ఎంసీ ఇతర అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.


## తెలంగాణలో బీజేపీకి అనుకూలంగా వాతావరణం

(మొదటి తరువాయి)

అమిత్ షా పర్యటనపై సైతం సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ అదిలాబాద్, సంగారెడ్డి సభలు విజయవంతం అయ్యాయన్నారు. పార్టీ బలహీనంగా ఉన్న ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో కూడా విజయ సంకల్పయాత్ర విజయవంతమైందన్నారు. పార్టీ జెండా మీదనే యాత్ర నిర్వహించామని తెలిపారు. బీజేపీపై కాంగ్రెస్, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలన్నారు. బీజేపీను దెబ్బ తీయాలని కుట్ర చేస్తున్నారని.. 17స్థానాల్లో విజయం సాధించే విధంగా ఎన్నికల నిర్వహణ ఉండాలని కిషన్ రెడ్డి కోరారు.

# మానవ బాంబులు పక్కనే ఉన్నాయ్

(మొదటి తరువాయి)



మీ పేగులు మెడల వేసుకొని తిరుగుతా.. మా ప్రభుత్వాన్ని ఏమన్న జేస్తే మానవ బాంబులైతాం అని రేవంత్ అంటున్నారు. ఆయన మాటలు వింటుంటే చాలా విచిత్రంగా అనిపిస్తుంది. జేబుల్లో కత్తెర్లు పెట్టుకుని.. జేబు దొంగలు తిరుగుతరు. కానీ ఆయన జేబుల కత్తెర్లు పెట్టుకుని తిరగడం ఏంటో అర్థం కావడం లేదు. అలాంటోడు మన ముఖ్యమంత్రి అని కేటీఆర్ విమర్శించారు. గతంలోనూ సెక్రటేరియట్‌లో మాట్లాడుతూ.. ఇక్కడ లంకె బిందెలు ఉన్నాయనుకొని వచ్చాను అని రేవంత్ అన్నారు. లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారు. ఈ లంకె బిందెల కథ, జేబుల కత్తెర్ల కథ అర్థం కావడం లేదు. నీ పక్కనే నల్లగొండ బాంబు, ఖమ్మం మానవ బాంబులు ఉన్నాయి. వాళ్లే నిన్ను ఖతం చేస్తారు. మేం ఏం చేయం. నీవు ఐదేండ్లు ఉండాలి.. నీవు ఇచ్చిన 420 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజలకు కూడా తెలియాలి ఎవరు గాడిదనో.. ఎవరు గుర్రమో.. రేవంత్ పాలన చూసిన తర్వాతనే మన నాయకుడు కేసీఆర్ గొప్పతనం, ఆ విలువ ఏందో తెలుస్తది. బీపీ పెంచుకుని ఆగమాగం కాకు.. బీపీ గోలి వేసుకుని హాయిగా కూర్చో అని రేవంత్‌కు సూచించారు. నీకు ప్రమాదం కాంగ్రెస్ నాయకులతోనే. హామీలు అమలు చేయకపోతే వెంబడపడుతాం.. వదిలిపెట్టే ప్రసక్తే లేదని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఇకపోతే నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాలం మంచిగా కాలేదు.. కరువు వస్తున్నది.. అందరం కలిసి ఎదుర్కొందాం అంటున్నాడు. ఇది కాలం తెచ్చిన కరువు కానేకాదు.. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. తెలంగాణలోని భౌగోళిక, వాతావరణ పరిస్థితులు, రైతుల దుస్థితి పట్ల కేసీఆర్‌కు పూర్తిస్థాయి అవగాహన ఉంది. కాబట్టే రైతులకు నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో పని చేశారు. గతంలో ఎన్నో ఏండ్లు వరుస కరువు చూశాం. కేసీఆర్ ముందు చూపుతోనే ఆ కరువు మీద సంధించిన బ్రహ్మాస్త్రమే కాళేశ్వరం ప్రాజెక్టు. ఇవాళ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డలో రిపేర్లు చేసి ఉంటే చొప్పదండి, హుజురాబాద్, కరీంనగర్, మానకొండూరులో ఎండుతున్న పంటలకు ఆ నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుండే. ఈ సన్నాసి రేవంత్ రెడ్డికి మేడిగడ్డ, కాళేశ్వరం, మల్లన్నసాగర్ అంటే ఎంటో తెల్వదు. చెరువులు నింపుడు తెల్వదు. రైతుల పంటలు కాపాడుడు అంతకంటే తెల్వదు. అందుకే ఇది కాలం తెచ్చిన కరువు కానేకాదు.. కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్న తర్వాత కూడా కాంగ్రెస్ తెచ్చిన కరువు అని ఊరురా చెప్పాలి. ఇదే టైంలో కేసీఆర్ ఉండి ఉంటే ఎ÷-లటైనా నీళ్లు తెచ్చి పంటలు కాపాడుతుండే. కేసీఆర్‌ను బద్నాం చేయాలనే ఉద్దేశంతోనే ఎల్‌ఎండీని ఖాళీ చేస్తున్నారు. భవిష్యత్‌లో కరీంనగర్‌లో కూడా గొంతు ఎండుతది.. డైలీ వాటర్ సప్లయి బంద్ అయితది. కేసీఆర్‌ను బద్నాం చేయడానికి ఇంత చిల్లర రాజకీయం సరికాదు అని కేటీఆర్ మండిపడ్డారు. గతంలో టీడీపీని ముంచిండు.. ఇప్పుడు కాంగ్రెస్‌ను కూడా ముంచేటట్టు ఉన్నారని ముస్లిం సోదరులు భావిస్తున్నారు. మోదీని రేవంత్ పొగడ్తలతో ముంచెత్తారు. ఆత్మగౌరవం కలిగిన ఏ తెలంగాణ బిడ్డ మాట్లాడని, ఒప్పుకొని మాటలు రేవంత్ మాట్లాడారు. రైతుబంధును కాపీ కొట్టి పీఎం కిసాన్ అని పెట్టుకున్నారు. మిషన్ భగీరథను చూసి హర్ ఘర్ జల్, మిషన్ కాకతీయను చూసి అమృత్ సరోవర్ అని పెట్టుకున్నారు. అలా అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా మారింది. అలాంటి తెలంగాణ మోడల్‌ను కించపరుస్తూ.. గుజరాత్ మోడల్‌ను చేస్తాం ఈ రాష్ట్రాన్ని అని రేవంత్ మాట్లాడుతున్నారు. అదానీని పొట్టుపొట్టు తిడుతాడు రాహుల్. నువ్వేమో అదానీతో ఆలయబలయ్ చేసుకుంటావ్. దిక్కుమాలిన పనులు చేసిన రేవంత్ ప్రభుత్వం.. 90 రోజుల్లోనే ప్రజాభిమానాన్ని కోల్పోయి ప్రజల్లో పలచన అయింది అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ప్రతిపక్షాలకు ఓటు వేస్తే పులిని ఇంట్లో పెట్టుకున్నట్లే

(మొదటి తరువాయి)



నెరవేర్చలేదు. ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ కూడా నియమించలేదు. వచ్చే ఎన్నికల్లో కేజీ బంగారం, బెంజ్ కారు ఇస్తామని మోసం చేస్తారు. నేను మీకు మంచి చేశానని నమ్మితే నాకు ఓటు వేయ్యండి. ప్రతిపక్షాలకు ఓటు వేస్తే పులిని తీసుకొచ్చి ఇంట్లో పెట్టుకున్నట్లే" అంటూ జగన్ దుయ్యబట్టారు. జగన్ ఇంకా మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం ముందురోజు అక్క చెల్లెమ్మలకు ఆర్థిక సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. 58 నెలల పరిపాలనలో అక్క చెల్లెమ్మల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా ముందుడుగు వేశామన్నారు. అక్కచెల్లెమ్మల సాధికారితకు దేశంలో మరే రాష్ట్రం చేయని విధంగా చేయూత అందించామని తెలిపారు. వైఎస్సార్ చేయూత కార్యక్రమంతో ప్రతీ మహిళకు ఆర్థిక స్వావలంబన చేకూరిందన్నారు. వైఎస్సాఆర్ చేయూత వంటి పథకాలను గత ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. నామినేటెడ్ పోస్టుల్లోనూ మహిళా రిజర్వేషన్లు కల్పించామన్నారు. మహిళల రక్షణ కోసం దిశా యాప్, దిశా పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. కోటి 30 లక్షల మంది మహిళల ఫోన్లలో దిశ యాప్ ఉందని.. మహిళా సాధికారత లక్ష్యంగా అడుగులు వేశామని చెప్పారు.

**- ఈ ఎన్నికల్లో మంత్రి గుడివాడ పోటీ చేయనట్లేనా?...**

వైఎస్సార్ ఆసరా ద్వారా పొదుపు సంఘాలకు ఊపిరి పోశామన్నారు. 99.83 శాతం రుణాల రికవరీతో దేశంలోనే పొదుపు సంఘాలు నెంబర్ వన్‌గా ఉన్నాయన్నారు. చేయూత ద్వారా అక్కచెల్లెమ్మలకు రూ.75వేలు ఇస్తున్నామని తెలిపారు. 31 లక్షల ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఇలాంటి మంచి పనులు జరిగాయా?... ఎక్కడా లంచాలు లేవన్నారు. గత ప్రభుత్వం అక్క చెల్లెమ్మల కోసం ఏరోజు ఆలోచించలేదని విమర్శించారు. అక్క చెల్లెమ్మలకు చేయూతనిచ్చి చేయి పట్టుకుని నడపిస్తున్నామన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చుకుంటూ ఆర్థిక సాయం అందించామన్నారు. అమ్మఒడి పథకంతో 53లక్షల మంది తల్లులకు అండగా నిలిచిన ప్రభుత్వం మనది అని చెప్పుకొచ్చారు. పిల్లల చదువుల కోసం ఈ స్థాయిలో అండగా నిలిచిన ప్రభుత్వం మరెక్కడా లేదన్నారు. గత ప్రభుత్వం అక్కచెల్లెమ్మలకు ఇలాంటి మేలు చేసిన చరిత్రే లేదని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కోసం సింహాల్లా పోరాడాల్సిందే

(మొదటి తరువాయి)

వచ్చిందన్నారు. హెూదా గురించి తలచుకొని షర్మిల కన్నీటి పర్యంతం అయ్యారు.

'గత పదేళ్ల నుంచి హెూదా ఊసే లేదు. హెూదా అంటే ఏంటోనని వింతగా చూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేక హెూదా ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఉద్యమించాలని నిర్ణయించుకుంది. ప్రత్యేక హెూదా ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడకుంటే హెూదా రాదు. 10 ఏళ్లలో ఏ ఒక్కరూ పోరాటం చేయలేదు. ప్రత్యేక హెూదా - ఆంధ్రుల హక్కు. ప్రజలు గొర్రెల లెక్క కాదు...సింహాల లెక్క బ్రతకాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పారు. గొర్రెలను బలి ఇస్తారు.. సింహాలను బలి ఇవ్వరు అన్నారు. హెూదా విషయంలో 10 ఏళ్లు గొర్రెలు అయ్యాం. మొదటి 5 ఏళ్లు చంద్రబాబు గొర్రెలను చేశాడు. తర్వాత 5 ఏళ్లు జగన్ గొర్రెలను చేశాడు. ఇప్పుడు మనం గొర్రెలం కాదు సింహాలం. సింహాల మాదిరిగా పోరాటం చేయక పోతే హెూదా రాదు. పోరాడితే పోయేది ఏమి లేదు..బానిస సంకెళ్లు తప్పా అని' షర్మిల విరుచుకుపడ్డారు.

**మోదీపై విమర్శలు**

తాము ఇన్నాళ్లు మంచిగా ఉన్నది చాలు. అలా ఉంటే హెూదా ఇచ్చారా ? మంచిగా ఉంటే పోలవరం కట్టారా? ఆంధ్రులను మోసం చేసిన ప్రధాని మోదీ ఒక డిఫాల్టర్. మోదీ ఒక కేడీ. హెూదా వచ్చి ఉంటే మన రాష్ట్రం డెవలప్ అయ్యేది. హెూదా వస్తే రూ.15 లక్షల కోట్లు వచ్చేవి. జగన్ అన్నకి అభివృద్ధి ధ్యాస లేదు. మాట ఇచ్చి మడత పెట్టిన ఘనత జగన్‌ది. జలయజ్ఞం కింద వైఎస్ఆర్ కట్టిన ప్రాజెక్టులకు దిక్కులేదు. వ్యక్తిగత రాజకీయాల కోసం ఏపీకి రాలేదు. రాజకీయాలు కావాలంటే 2019లో ఇక్కడ పార్టీ ఏర్పాటు చేసే వారం. హెూదా సాధన, విభజన సమస్యల కోసం వచ్చా. రాహుల్ గాంధీ ఇచ్చిన మాటతో వైఎస్ఆర్ బిడ్డ ఆంధ్రలో అడుగు పెట్టింది. హెూదాపై మొదటి సంతకం పెడతా అని హామీ ఇచ్చారు అందుకే వచ్చా. హెూదా లేకపోతే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి లేదు. హెూదా రాకపోతే మన బిడ్డలకు ఉద్యోగాలు రావు. రాష్ట్రానికి భవిష్యత్ లేదు. ప్రత్యేక హెూదా ఊపిరి అవుతుంది. ఊపిరి లేకుండా బ్రతక గలమా ? రాష్ట్రమంతా కాంగ్రెస్ శ్రేణులు ఉద్యమించాలి. హెూదా సాధించే వరకు విశ్రమించేది లేదు అని' షర్మిల స్పష్టం చేశారు.

**ఏపీలో బీజేపీ రాజ్యం..?**

'బీజేపీకి రాష్ట్రంలో ఒక్క ఎంపీ లేరు , ఒక్క ఎమ్మెల్యే లేరు. అయినా రాష్ట్రంలో బీజేపీ రాజ్యం ఎలుతుంది. జగన్ ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారు. జగన్ అధికారంలో ఉంటే బీజేపీ ఉన్నట్లే. హెూదా వచ్చి ఉంటే వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవి. రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్లు దాటిన రాజధాని లేదు. హైదరాబాద్ 10 ఏళ్లు ఇస్తే అవసరం లేదని వచ్చారు. ఇక్కడ ఏం ఉద్ధరించారు. రాష్ట్రానికి సిగ్గు చేటు. ఇతర రాష్ట్రాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతుంది. రాష్ట్రం మాత్రం 25 ఏళ్లు వెనక్కి వెళ్ళింది. ఆంధ్ర అభివృద్ధి నాది అని మోదీ హామీ ఇచ్చారు.

# బీసీ సంక్షేమ హాస్టళ్లలో అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

## -వామపక్ష విద్యార్థి సంఘాల

తరంగాలు/హన్మకొండ ప్రతినిధి:

హనుమకొండ జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ హాస్టళ్లు అవినీతిలో కూరుకుపోయాయని, వార్డెన్ల ఆకృత్యాలు తారాస్థాయికి చేరిందని, వెంటనే విచారణ జరపాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం ఉదయం కలెక్టరేట్ ఆఫీస్ లో బీసీ సంక్షేమ శాఖ అధికారి రాంరెడ్డి ని కలిసి విద్యార్థి సంఘాలు వినతి పత్రం అందజేశారు.పి డి ఎస్ యు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మొగలి వెంకటరెడ్డి (యు ఎస్ ఎఫ్ ఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రాజేష్ నాయక్ (పిడిఎస్యు )జిల్లా కార్యదర్శి బొక్కల నరసింహారావు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటున్న బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆహార నాణ్యత లోపించిందని, విద్యార్థుల సంఖ్యను అధికంగా చూపించి అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి, అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.పోస్టుమెట్రిక్ మరియు ప్రిమెట్రిక్ బీసీ సంక్షేమ హాస్టల్లో హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా, హాస్టల్లో రికార్డ్ సరిగా మెయిన్ టెన్ చేయడంలేదని, వసతి గృహంలో బియ్యం, కూరగాయలు, గ్రాసరి మరియు ఆదివారం చికెన్ అన్నింటిలో విద్యార్థుల సంఖ్య కంటే అదనపు సంఖ్యను రిజిస్టర్లో మాన్యువల్ గా రాసుకుంటూ పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. గతంలో బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు బయోమెట్రిక్ ఉండేదని కరోనాకాలంలో దాని సాకు తో బయోమెట్రిక్ ను తీసివేశారని... దీంతోపాటు గతంలో.. ఉదయం పూట ప్రేయర్ సమయంలో విద్యార్థుల సంఖ్యను ఫోటో రూపంలో పై అధికారుల కు సమాచారాన్ని చేరవేసేవారని ఇప్పుడు అది కూడా లేకపోవడంతో యదేచ్చగా మూడు పువ్వులు ఆరు కాయలు ఉన్న చందంగా విద్యార్థుల సంఖ్య తక్కువ ఎక్కువ సంబంధం లేకుండా ఈరోజు ఉన్న విద్యార్థుల కంటే బార్డర్ రిజిస్టర్లో ఎక్కువ సంఖ్యను నమోదు చేస్తూ తద్వారా ఆరోజు మిగులు బియ్యం కూరగాయలు ఇతర కిరాణం, సామాగ్రిఉప్పులు, పప్పులు అన్నిటిపై పెద్ద స్కాం హాస్టల్ లో నడుస్తున్నదని దీనిపై జిల్లా వ్యాప్తంగా సమగ్ర న్యాయవిచారణ చేసి అవినీతి అక్రమాలకు పాల్పడ్డ అధికారులను సస్పెండ్ చేసి హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని, లేదంటే పెద్ద ఎత్తున వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో (పి డి ఎస్ యు) రంజిత్ (ఏఐఎస్ఎఫ్) వేల్పుల చరణ్, (యు ఎస్ఎఫ్ఐ) జిల్లా నాయకులు బాలగోని రాకేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి

**-స్వార్థరాజకీయాల కోసం పార్టీ నుంచి వెళ్లినవారితో నష్టమేమీలేదు**
**-పార్టీ శ్రేణులు అధైర్యపడొద్దు ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకుని చూసుకుంటాం**
**-బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులను బెదిరింపులకు గురిచేస్తూ..పార్టీ మారాలని బలవంతపు చర్యలు మానుకోవాలి**
**-పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి: కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బి.ఆర్.ఎస్.పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.గురువారం హనుమకొండలోని వారి నివాసంలో మాట్లాడుతూ..కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని,స్వార్థరాజకీయాల కోసం పార్టీ నుంచి వెళ్లినవారితో నష్టమేమీ లేదన్నారు. పార్టీ నుంచి ఎందుకు వెళ్లామా అని.. వారు కూడా తమ తప్పును గుర్తించే రోజు దగ్గరలోనే ఉందన్నారు.పార్టీ శ్రేణులు అధైర్యపడవద్దని,పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటానని అన్నారు.బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులను,కార్యకర్తలను బెదిరింపులకు పాల్పడుతూ..పార్టీ మారాలని చేస్తున్న బలవంతపు చర్యలు మానుకోవాలని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణకు సాధ్యంకాని హామీలు ఇచ్చి అబద్దాల పునాదులపై అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

# దళిత బంధు రెండవ విడత లబ్దిదారులకు వెంటనే మంజూరు చేయాలి



తరంగాలు/కన్నాయిగూడెం ప్రతినిధి ఈరోజు ఏటూరునాగారం మండల కేంద్రం లో దళిత బంధు రెండవ విడతలో ఎంపికైన లబ్దిదారులకు యూనిట్ల ఏర్పాటు కోసమై నిధులు వారి అకౌంట్లో వేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలకు ముందే దళిత బంధు రెండవ విడత లబ్దిదారుల ఎంపిక జరిగినప్పటికీ నిధుల మంజూరు విషయంలో జాప్యం చేస్తున్నారని, నూతన ప్రభుత్వం దళిత బంధు విషయంలో ఎలాంటి రాజకీయ వివక్షత చూపకుండా ఎంపికైన లబ్దిదారులకు వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు.అనంతరం కళ్ళకు నల్లగంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి చంద్రబాబు కాళ్ళ రామకృష్ణ వావిలాల ముత్తయ్య కొండ గొర్ల తిరుపతి కొండ గొర్ల రాజేష్ బోడ సారయ్య దేపాక శ్రీరామ్ మాదరి పద్మ వెంకట్ నర్సయ్య జాగటి లాలయ్య జనగం రవీందర్ పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యార్థి దశలోనే గట్టి పునాదులు నిర్మించుకోవాలి

**-: చిలువేరు సమ్మయ్య గౌడ్,**
**-ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహకంగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ సేవలు**
**-పేద విద్యార్థులను ప్రోత్సహించడంలో సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం: ఎంపీటీసీ దుబాకుల వెంకన్న**
**-సేవా గుణం కలిగి ఉండడం సమ్మయ్య గౌడ్ కి దేవుడిచ్చిన వరం: మాజీ సర్పంచ్ మాచర్ల ప్రసాద్**
**-గొప్ప మనసుతో విద్యార్థులను ప్రోత్సహించడం సమ్మి గౌడ్ వ్యక్తిత్వానికి నిదర్శనం: పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాలేరు యాదగిరి**
**-10/10 గ్రేడ్ సాధించిన ప్రతి విద్యార్థికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ తరపున 5,116 రూ లు ప్రోత్సాహక బహుమతి**





తరంగాలు/కేసముద్రం/ కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు,పెన్నులు, పెన్సిల్,షార్ప్నర్, ఎరేజర్ లతో కూడిన పరీక్ష సామాగ్రి కిట్ లను ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ అందజేశారు. ప్రధానోపాధ్యాయులు కాలేరు యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ ప్రతినిధులు, శ్రేయోభిలాషుల చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు.ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యార్థి దశలోనే గట్టి పునాదులు నిర్మించుకున్నప్పుడే... బంగారు భవిష్యత్తు మీ సొంతం అవుతుందని శ్రద్ధగా చదువుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత స్థానం లభిస్తుందని, ఎంత కష్టమైనా దాన్ని ఇష్టపడి చదివినప్పుడే మనం అనుకున్న గమ్యాన్ని అలవోకగా చేరుకోవచ్చు అని అన్నారు. నాకు ఉన్నంతలో ఆ దేవుడిచ్చిన దానిలో కొంత సమాజంలో సేవ చేయడానికి అవకాశం వచ్చినందుకు సంతోషిస్తూ ఈ సందర్భంగా విద్యార్థులు జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుటకు ప్రోత్సాహకంగా పరీక్షా సామాగ్రిని అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీటీసీ దుబాకుల వెంకన్న మాట్లాడుతూ సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన పరీక్ష సామాగ్రిని అందజేయడం సంతోషకరమని, సమ్మయ్య గౌడ్ మండల కేంద్రంలో చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రతి నిరుపేద ఇంటికి చేరుతున్నాయని అలాంటి వ్యక్తికి మేము మా తరపున అన్ని విధాలా భవిష్యత్తులో ఆయన చేసే ప్రతి కార్యక్రమానికి మా సహాయ సహకారాలు అందజేస్తూ చేదోడువాదోడుగా ఉంటామని అన్నారు. మాజీ సర్పంచ్ మాచర్ల ప్రసాద్ మాట్లాడుతూ సమ్మి గౌడ్ పౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద ప్రజలకు పేద విద్యార్థులను ఎన్నో విధాలుగా ఆదుకుంటున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ సేవలు మరువలేనివని, మధ్యతరగతి కుటుంబానికి చెందిన సమ్మి గౌడ్ గొప్ప మనసుతో ఆయన చేస్తున్న సేవలు ప్రతి కుటుంబానికి చేరుతున్నాయని, కోట్ల డబ్బు సంపాదించిన 100 రూపాయలు ఖర్చు పెట్టాలని ఈ రోజులలో సమ్మి గౌడ్ ఎంతోమందికి ప్రతి ఇంటికి చేరేలా తన సేవలో అందిస్తున్నారని ఈ విషయంలో తనని అభినందించడంలో అతిశయోక్తి లేదని అన్నారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్ కాలేరు యాదగిరి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఫౌండేషన్ సేవలు ఎంతోమందికి ఆదర్శనీయంగా ఉన్నాయని,తనకు ఉన్న సంపదలో తను చేస్తున్న సహాయం మండల కేంద్రంలోని ప్రజలందరి నోట వినిపిస్తుండడం గమనార్హం అని అన్నారు ఇంత మంచిగా సేవలందిస్తున్న సమ్మయ్య గౌడ్




ప్రజలందరికీ ఆశీర్వాదాలు ఇంకా ఉన్నత స్థాయిని చేరుకొని నిండు నూరేళ్లు చల్లగా ఉంటూ ఇంకా వారి సేవలను నిరుపేదలకు అందేలా చూస్తారని కొనియాడారు. అదేవిధంగా పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల నరసయ్య మాట్లాడుతూ సహాయం చేయాలని మంచి వ్యక్తిత్వం కలిగి ఒక లక్ష్యంతో ఏమీ ఆశించకుండా సమ్మి గౌడ్ సేవలు సమాజం పట్ల మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

కాంగ్రెస్ మండల నాయకులు దామర కొండ ప్రవీణ్ మాట్లాడుతూ రోజురోజుకీ సమాజంలో స్వార్థం పెరిగిపోతున్న ప్రస్తుత కాలంలో ప్రజల అవసరాలను గుర్తించి తన వంతు సహాయంగా ముందుకు వస్తూ ఉన్నదాంట్లో సమాజంలోని నలుగురికి సహాయం చేస్తూ తలలో నాలుకలా,కుటుంబ సభ్యుడిగా సేవ చేస్తున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మార్కా యాకన్న,నల మాస శంకర్,రమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,బి. అంజయ్య,డాక్టర్ వి గుణాధర్ రావు,డి. హుస్సేన్,జి.వెంకటగిరి, కే.భాస్కర్,ఎస్.సత్యం, డి.శ్రీనివాసరావు, డాక్టర్ పి. యాకమ్మ,కె.వి సుమతి, భీముడు,కిషన్ శ్రీనివాస్, కొండేటి కళాధర్,శీలం మహేష్ ద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని మార్చే శక్తి విద్యార్థి విద్యార్థులదే

**-సమాజంలో మార్పు చైతన్యం తీసుకుని రావడానికి విద్యాసంస్థలు నాంది పలకాలి**
**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి .**



తరంగాలు /పరకాల: పరకాల పట్టణంలోని గణపతి డిగ్రీ కళాశాలలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కి ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి విద్యార్థిని విద్యార్థులచే కవాతు నిర్వహించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ని సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలలో చైతన్యం వస్తే పాలకులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని పాలన చేస్తారని అన్నారు. ప్రజలలో చైతన్యం వస్తేనే రాజకీయాలలో డబ్బు ప్రభావం తగ్గుతుందని సమాజాన్ని మార్చే శక్తి విద్యార్థిని విద్యార్థులపై ఉందని సమాజంలో మార్పు చైతన్యం తీసుకుని రావడంలో విద్యాసంస్థల నాంది పలకాలని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల ఇబ్బందులను పరిష్కరించేందుకు తన వంతు సహకారం ఉంటుందని పేద విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకే కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఫీజు రీయిబర్స్మెంట్ పథకాన్ని అమలు చేసి ఎందరో పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థానంలో ఉన్నారని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల వల్ల విద్యాసంస్థలు అధ్యాపకులకు, సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నారనేది వాస్తవమని రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యాసంస్థలను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని గత పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో ఏడు లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్యాసంస్థలను కాపాడుకునేందుకు విద్యాసంస్థలకు ఫీజు బకాయిలు చెల్లించడంతోపాటు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించడమే విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి రాష్ట్ర ప్రభుత్వం పెడుతుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, పరకాల మండల అధ్యక్షుడు కటుకూరి దేవేందర్ రెడ్డి, నడికుడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, యూత్ అధ్యక్షుడు మచ్చ సుమన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మ కంటి చంద్రమౌళి, దాసరి బిక్షపతి, రంజాన్ ఆలీ, కౌన్సిలర్స్ పసుల లావణ్య రమేష్, ఏకు రాజు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జలేశ్వరాలయంలో శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి శ్రీ మహంకాళి మహాలక్ష్మి మహా సరస్వతి శ్రీ చక్ర సహిత కాకతీయుల కాలంనాటి పరమ పవిత్ర శివలింగం కలిగిన శ్రీ జలేశ్వరాలయం లో కొత్తగా శివలింగం అమ్మవారు గణపతి సుబ్రహ్మణ్యస్వామి నంది ధ్వజస్తంభ ప్రతిష్ట సుందరంగా ప్రతిష్టించబడిన సందర్భంగా ఆలయాన్ని దర్శించుకుని ఆ భగవంతుని కృపను పొంది మహాశివరాత్రి మహోత్సవాలలో భాగంగా శివ కళ్యాణం ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి ఈ మహోన్నత కార్యక్రమంలో అందరూ పాల్గొని స్వామివారి కృప కటాక్షములకు పాత్రులు కాగలరని శ్రీ జలేశ్వరాలయ చైర్మన్ మట్ల శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని గురువారం రోజు అశోక హోటల్ హనుమకొండ లో యూబీఐ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు. అనంతరం వరంగల్ జిల్లా పర్వత గిరి మండలానికి చెందిన కుమారి అంతర్జాతీయ పారా గేమ్స్ లో పాల్గొన్న క్రీడాకారిణి జీవంజి దీప్తి ని అదనపు కలెక్టర్ సన్మానించడం జరిగినది.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు అందరూ కూడా అన్ని రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.అలాగే కుమారి దీప్తిని క్రీడారంగంలో అంతర్జాతీయంగా పథకాలు సాధించినందుకు వారిని ప్రశంసించి వారికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా మెమో%శీ%టోను, ప్రైజ్ మనీ అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో యు బి ఐ వరంగల్ రీజినల్ ఆఫీస్ డిప్యూటీ రీజినల్ హెడ్ ఎన్. శ్రీనివాస్, రంగయ్య నాయుడు మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మహిళలు అభివృద్ధి చెందడానికి బ్యాంకు అన్ని విధాలుగా వివిధ రకాల లోన్ల రూపంలో అందించడానికి ముందుంటుందని సూచించారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఈవో,ఎండి మనీమేక్ లై మహిళలకు వివిధ రకాల కొత్త పథకాలను అందిస్తున్నారు.ఎస్ హెచ్ జి రుణాలు రూ.13.00 కోట్లు రుణాలు అందిచడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఏజీఎం సర్వీస్,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ హవేలి రాజు,శ్రీధర్,వినోద్,జీవన్ మహిళా ఉద్యోగినీలు అపరాజిత, జ్యోతి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు వివిధ రకాల బ్యాంకు కస్టమర్స్ పాల్గొన్నారు .

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



తరంగాలు /నర్సింహులపేట మహిళలు ఏ రంగంలో కూడా తక్కువ కాదని నిరూపిస్తున్నారని ఆదర్శ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కొమరమ్మ అన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదర్శ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలలో క్రీడలను నిర్వహించి బహుమతులను ఇవ్వడం జరిగింది. మహిళలను శాలువాలతో సత్కరించారు. మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా దినోత్సవం సంబరాలు, అందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం వీరయ్య, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ దిలీప్, సీసీలు భీముడు, సత్యనారాయణ, సమ్మయ్య, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవానికి ముస్తాబైన కళ్యాణమండపం

**-మహా శివరాత్రి బ్రహ్మోత్సవములకు ఏర్పాట్లు పూర్తి**

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
మహాశివరాత్రి పర్వదినాన శ్రీశ్రీశ్రీ రుద్రేశ్వర స్వామి వారి వెయ్యి స్తంభముల ఆలయంలో స్వామివారి కల్యాణ మండపం ప్రారంభోత్సవానికి ముస్తాబయింది చారిత్రాత్మక తెలుగునాట అద్వితీయ భక్తి సాహితీ సంస్కృతికి సమరాంగణ పాలకులుగా పేరు గాంచిన కాకాతీయ ప్రభువులచే నిర్మింపబడి, ప్రతి నిత్యము వారిచే పూజలందుకొని, శతాబ్దాల కాగమనంలో సైతం తన ప్రభావంతో, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన శ్రీ రుద్రేశ్వర స్వామి వారి వేయిస్థంభముల దేవాలయంలో లోక కళ్యాణార్థము స్వస్తిశ్రీ శోభకృత్ నామ సం?ర మాఘ బ౹౹ద్వాదశి తేది: 07-03-2024 గురువారం నుండి తేది: 11-03-2024 సోమవారం వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహించబడును






# ఎంపీలు వద్దిరాజు, నామలకు ఖమ్మం శివార్లలో ఘన స్వాగతం



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రలకు ఖమ్మం శివార్లలో బి.ఆర్.ఎస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన రవిచంద్ర మొదటి సారి ఎంపీ నామతో కలిసి గురువారం ఉదయం హైదరాబాద్ నుంచి విచ్చేసిన సందర్భంగా ఖమ్మం నగర శివార్లలో బీఆర్ఎస్ శ్రేణులు,వద్దిరాజు రవిచంద్ర సేవా సమితి,రవిచంద్రన్న యువసేన, టీం ఆఫ్ వద్దిరాజు రవన్న యూత్ ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం పలికారు.

# అసోసియేషన్ స్థలం కేటాయించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్



తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణం కొరకు స్థలం సర్వేనెంబర్ 626 యందు చింతపల్లి కాలనీలో స్థలం కేటాయించిన మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు మరియు మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ మరియు మిర్యాలగూడ ఫోటోగ్రఫీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నల్లమోతు సిద్ధార్థ మిర్యాలగూడ ఫోటోగ్రఫీ అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా మా అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేసినారు ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యక్షులు సిరిమల్లె వెంకన్న గౌడ్,కార్యదర్శి పందిరి లక్ష్మణ్, కోశాధికారి బంటునాని, వర్కింగ్ ప్రెసిడెంట్ వసంతచారి, ఉపాధ్యక్షులు జలనీల రాజశేఖర్, యూసుఫ్, గంధంచక్రి, ములుగుసంతోష్, కట్టాసంతోష్ ,కలాంగిబ్రహ్మం, ఉంగరాల శ్రీను, నేరెళ్ళ శేఖర్,మరియు మిర్యాలగూడ ఫోటో అండ్ వీడియోగ్రఫీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అందరూ పాల్గొన్నారు

# తీర్థాల జాతరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో



ఖమ్మం తీర్థాల జాతర మహాశివరాత్రి సందర్భంగా పోలీస్ కమిషనరేట్ పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుడా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. నిర్వహుకులు ఆలయ స్వాగత ద్వారం మొదలుకొని గర్భాలయం వరకు క్యూలైన్లు, చలువ పందిళ్లు, పరిసరాలు తిరిగి పరిశీలించారు.సీసీ కెమెరాలు ఏర్పాటు, పార్కింగ్, ఆర్టీసీ బస్ స్టాప్, తదితర ప్రాంతాల దగ్గర బారికేట్ల ఏర్పాటు పరిశీలించి తగిన సూచనలు చేశారు. వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్నానపు ఘాట్ , ఇతర ప్రాంతాలలో నిరంతర విద్యుత్ కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా అధికారులతో సమన్వయం చేసుకొవాలని సూచించారు. భక్తుల వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకొవాలన్నారు. కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ఏస్బీ ఏసీపీ ప్రసన్న కుమార్, రూరల్ సిఐ రాజిరెడ్డి పాల్గొన్నారు.

# రాజు స్వగృహ టౌన్ షిప్ ఆస్తులు ఖచ్చితమైన ధరల నిర్ణయానికి ప్రతిపాదనలు చేపట్టాలి



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
రాజీవ్ స్వగృహా జలజ టౌన్‌షిప్ ఆస్తులను ఖచ్చితమైన ధరల నిర్ణయానికి ప్రతిపాదనలు సమర్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పేర్కొన్నారు.బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లిలో గల జలజ టౌన్‌షిప్ (రాజీవ్ స్వగృహ) గృహసముదాయాల ఆస్తులను ధరలు నిర్ణయించడానికి జిల్లా కలెక్టర్/ చైర్మన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మార్గదర్శకాలపై రాజీవ్ స్వగృహ కార్పోరేషన్ లిమిటెడ్, రెవెన్యూ, మున్సిపల్, ఆర్.అండ్.బి, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న 8 టవర్స్ (576), ఫ్లాట్స్, ఖాళీస్థలాన్ని 2013లో పనిచేపట్టబడి అసంపూర్తిగా ఉన్నటువంటి వాటి విలువను నిర్ధారించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో కూలంకషంగా చర్చించి తదుపరి చర్య నిమిత్తం సంబంధిత ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించేందుకు కమిటి ఆమోదం తెలిపడం జరిగిందన్నారు.నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, రాజీవ్ స్వగృహ కార్పోరేషన్ ఎస్.ఈ సి.భాస్కర్‌రెడ్డి, ఆర్.అండ్.బి ఎస్ఈ శ్యాంప్రసాద్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ పద్మ, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి జి.గణేష్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్‌గోపాల్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు సమావేంలో పాల్గొన్నారు.

# సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన మాలోత్ రాందాస్ నాయక్



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో
ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడులో ఎం పి డి ఓ ఆఫీస్ దగ్గర సీసీ రోడ్లకు వైరా శాసనసభ్యులు మాలో రామదాసు నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం ఎం పి టి సి దుద్దుకురి మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, వేల్పుల నరసింహారావు, అల్లడి నరసింహారావు, నరవనేని పుల్లారావు, పోతురాజు నాగరాజ్, దుద్దుకూరు సుమంత్, లచ్చు నాయక్, కళ్యాణం నరేష్, సాయిల కృష్ణయ్య, ఎల్లంకి పుల్లయ్య, దుద్దుకురి నరసింహారావు, జోగారావు, చౌడం నరసరావు, రామ్ శెట్టి నాగేశ్వరావు, భూపతిరావు, పురస్తపురపు శ్రీను, పాపకల్లు ఎంపీటీసీ స్వాతి , నున్న కృష్ణయ్య, కొల్లిపాక శ్రీను,ఎడపల్లి చిట్టిబాబు,గుగులోతు రాంబాబు,అల్లాడి లింగారావు, చలమల నరసింహారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ( నవీన్), తోట శ్రీను, వాంకుడోత్ కిషన్, అల్లడి నరసింహారావు, నాగేశ్వరావు, కొల్లిపాక వెంకటేశ్వర్లు, అజ్మీర రాంబాబు, మెంతుల కృష్ణ, చిలుకూరి కృష్ణయ్య,మాచినేని సత్యం, బానోత్ జగన్ , భూక్య వెంకటేష్ , తెల్లం ప్రసాద్ , వరుస రమేష్, భూక్య మోహన్, మిరియాల కిరణ్ కుమార్, పత్తిపాటి మోహన్, ఇల్లంగి సుందర్రావు, పురేటి తిరుపతి, ఇనపనూరి కృష్ణయ్య, భూక్య అనిల్, మాలోత్ నాగేష్, గూగుల్ భాస్కర్, ఎస్టి సెల్ జిల్లా కార్యదర్శి గూగులోతు శ్రీనివాసరావు, హతిరం, పనితీ వెంకటేశ్వర్లు, మాడుగుల నాగరాజు, ఎస్కే మైబు, మర్రి నరసింహారావు, మోహన్, హరిగల నరసింహారావు, గార్లపాటి నరసింహారావు,వేల్పుల రమేష్ ,మంద దేవేందర్, పోతురాజు రాములు, మంద సురేష్ , భానోద్ ధర్మ , మందకృష్ణ, గుడిపిన్ని కృష్ణ, సిలవరాజు తదితరులు పాల్గొన్నారు.

# కలిసి పనిచేద్దాం సమస్యల పరిష్కారం కోసం కృషిచేద్దాం

**-మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**



తరంగాలు/ మహబూబాబాద్
ప్రజల సమస్యలను వెలికితీసి., వెలుగులోకి తెచ్చే జర్నలిస్ట్ లు,లి సమస్యల పరిష్కారం కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసే పోలీసులం కలిసి పనిచేద్దాంలి అని.. జిల్లావ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషిచేద్దాం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్‌అన్నారు నూతనంగా మహబూబాబాద్ ఎస్పీగా బాద్యతలు స్వీకరించిన సుధీర్ రాంనాద్ కేకన్ ను టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ఆద్వర్యంలో ఆ..సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ..సందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ను శాలువతో సత్కరించి., యూనియన్ స్టేట్ డైరీని అందజేశారు. అనంతరం ప్రత్యేకంగా తయారుచేయించిన జ్ఞాపికను ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ కు అందజేశారు. ఈ..సందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జర్నలిస్ట్ సంఘం నాయకులతో పలు అంశాలపై మాట్లాడారు. ఈ..కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ తోపాటు సంఘం జిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లాప్రధానకార్యదర్శి ఉప్పల రంగ, లిజిల్లానాయకులు ఉమ్మగాని మధు, పద్మం మహేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- విభిన్న రంగాలలో ప్రతిభ చూపిన మహిళలను సన్మానించిన
- జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి
:హన్మకొండ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సిక్తాపట్ నాయక్,ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా , డాక్టర్ అనితా రెడ్డి, డి. డబ్ల్యు.ఓ మధురిమ హాజరై విభిన్న రంగాలలో ప్రతిభ చూపిన మహిళలను ,మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బెస్ట్ సోషల్ సర్వీసర్ గా అనితా రెడ్డి నీ గుర్తించి సన్మానింహారు. అనంతరం అనిత రెడ్డి మాట్లాడుతూ అతిధిగా , సన్మానగ్రహితగా ఒకే వేదిక పంచుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

RNI . TELTEL / 2022 / 83463
తరంగాలు జాతీయ దిన పత్రిక
Tharangalu Daily News Paper

# ఉచిత పథకం అమలు కాని వారు నిరాశ చెందకండి

**-అంబటి మహేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు**

తరంగాలు/కేసముద్రం/

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కు పథకం ఇవ్వడం, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ఉచిత విద్యుత్తు అందించేటువంటి కార్యక్రమాన్ని అమలు చేస్తున్న విషయం ప్రజలందరికీ తెలిసిన విషయమే, ప్రజా పాలనలో ప్రజలందరూ ఉచిత విద్యుత్ కోసం ,సబ్సిడీ గ్యాస్ సిలిండర్ కోసం దరఖాస్తు చేసుకున్నటువంటి వారు ఎవరికైనా ఉచిత విద్యుత్తు పథకం అమలు కాకుండా జీరో బిల్లు రానివారు, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు రాని లబ్ధిదారులు మండల



ప్రజా పరిషత్ కార్యాలయంలో(ఎం పి డి ఓ) ప్రజా పాలన సేవా కేంద్రమును ప్రతి మండల కేంద్రాలలో ప్రభుత్వం ఏర్పాటు చేయటం జరిగిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి తెలిపారు. కావున పథకం అమలు కానీ లబ్ధిదారులు సంబంధిత ఎంపీడీవో ఆఫీస్ నందు ప్రజా పాలన దరఖాస్తు రసీదు, కరెంటు బిల్లు జిరాక్స్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్, గ్యాస్ సబ్సిడీ కోసం వీటితో పాటు గ్యాస్ కనెక్షన్ నెంబర్, కంపెనీ వివరాలను తెలియపరచు జిరాక్స్ ను జతచేసి ఆఫీసు నందు సమర్పించాలని, మరియు ఆరోజు దరఖాస్తు చేసుకొని నూతన లబ్ధిదారులు కూడా అప్లికేషన్ చేసుకోవాల్సిందిగా వారు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమం గురువారం నుండి ప్రారంభమైంది, ఎంపీ ఎన్నికల కోడ్ రానంతవరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని కావున లబ్ధిదారులు సంబంధిత ఆఫీసులో అధికారులను సంప్రదించాలని వారు తెలిపారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదలకు వరం

**-రాబోయే రోజులలో పెళ్లయిన వెంటనే లక్ష 116 రూపాయల చెక్కుతో పాటు తులం బంగారం.**
**-కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం..**
**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.**

/పరకాల:

గురువారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణం, పరకాల, నడికుడా, దామెర, ఆత్మకూరు మండలాల పరిధిలోని 69 మంది లబ్ధిదారులకు 69 లక్షల 8 వేల 4 రూపాయల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధి దారులకు పరకాల పట్టణం నుండి ముగ్గురికి 3 లక్షల 348 రూపాయలు, పరకాల మండలం నుండి 14 మందికి 14 లక్షల ఒక వెయ్యి



624రూపాయలు, నడికూడా మండలం నుండి ఏడుగురికి 7 లక్షల 8 వందల 12 రూపాయలు, ఆత్మకూరు మండలం నుండి 27 మందికి లబ్ధిదారులకు 27 లక్షల 3 వేల132 రూపాయలు,, దామెర మండలం నుండి 18 మందికి 18 లక్షల 2 వేల 88 రూపాయలు మొత్తం 69 మంది లబ్ధిదారులకు 69 లక్షల 8వేల 4 రూపాయల చెక్కులను అందజేయడం జరిగినది. ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదల పక్షాన పనిచేస్తుందని, గత ప్రభుత్వం లో ఉన్న పథకాలను కూడా కొనసాగిస్తూ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పాలన కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు చెక్కులను ఇవ్వడం జరుగుతుందని వెంట వెంటనే ఆర్డీవోలు తాసిల్దార్లు అందించేలా కృషి చేస్తున్నారని ఇకనుండి గతంలో లాగా లబ్ధిదారులు నెలల తరబడి ఎదురు చూడాల్సిన అవసరం లేకుండా పెళ్లయిన వెంటనే అందించేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని పెళ్లికి ముందే లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని అందుకు అధికారులు సహకరించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# భాజపా ఆర్థిక అవకతవకలను నల్లధనం మూలాన్ని దాచిపెట్టేందుకు ఎస్‌బీఐని వాడుకున్నారు

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

**-రికార్డులను తారుమారు చేసేందుకే జాప్యం**
**-ఎలక్టోరల్ బాండ్స్ డేటా కోసం సుప్రీం కోర్టును గడువు కోరడం వెనుక అనుమానాలు**

ఎలక్టోరల్ బాండ్ల ద్వారా తన లావా దేవిలను దాచడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియాని కవచంగా ఉపయోగించుకుంటుంది.ఏఐసిసి/టిపిసిసి ఆదేశాల మేరకు గురువారం ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సుప్రీం కోర్టును మరింత సమయం కోరడాన్ని,ఎలక్టోరల్ బాండ్ల ద్వారా తన లావాదేవీలను దాచడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)ని కవచంగా వాడుకోవడాన్ని నిరసిస్తూ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నక్కలగుట్ట స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా ఎదుట ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎలక్టోరల్ బాండ్ పథకం యొక్క ప్రాథమిక లబ్ధిదారుగా ఉన్న అధికార బీ జే పీ భాజపా ఆర్థిక అవకతవకలను, నల్లధనం మూలాన్ని దాచిపెట్టేందుకు ఎస్‌బీఐని వాడుకుతున్నారు. రికార్డులను తారుమారు చేసి పార్లమెంట్ ఎన్నికలు ముగిసేవరకు జాప్యం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఎలక్టోరల్ బాండ్స్ డేటా కోసం గడువు పొడిగించాలని ఎస్.బి.ఐ సుప్రీం కోర్టును కోరడం వెనుక అనుమానాలకు దారి తీస్తోంది.ఈ బాండ్ల ద్వారా బిజిపి పార్టికి ఫేవర్ లు ఇచ్చిన వారి పేర్లు బయటపెట్టకుండా మోసం చేయడంలో ఎస్.బి.ఐ. బిజేపి పార్టీతో కుమ్ముకైంది.ఎస్.బి.ఐ డిజిటల్




ఇండియా,కంప్యుటరైజ్డు ఎకౌంటు కు ఏమయింది.
సుప్రీంకోర్టు ఇటీవల బీ జే పీ యొక్క ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని భావించి నిషేధించింది. ఈ పథకం కింద స్వీకరించిన విరాళాలను బహిర్గతం చేయాలని రాజకీయ పార్టీలను కోర్టు ఆదేశించింది,ఎన్నికల విరాళాలపై పూర్తి సమాచారాన్ని మార్చి 6, 2024లోపు బహిరంగపరచాలని,ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ని ఆదేశించింది. ఎన్నికల్లో నల్లధనానికి వ్యతిరేకంగా నిర్ణయాత్మక చర్యగా ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా విస్తృతంగా స్వాగతించారు.2017లో పథకం ప్రవేశపెట్టినప్పటి నుండి రాజకీయ పార్టీలు సమిష్టిగా 12,000 కోట్లకు పైగా అందుకోగా, బీ జే పీ ఒక్కటే 26,566.11 కోట్లను అందుకుంది, ఇది మొత్తం ఎలక్టోరల్ బాండ్లలో 55 శాతం ఉన్నాయి. ఎలక్టోరల్ బాండ్ పథకం యొక్క ప్రాథమిక లబ్ధిదారుగా ఉన్న అధికార బీ జే పీ,సుప్రీం కోర్టు నిర్ణయం తర్వాత ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది.దాతల గురించిన సమాచారం పబ్లిక్‌గా మారిన తర్వాత,ఎంపిక చేసిన కార్పొరేట్‌లతో తన సంబంధాలను బహిర్గతం చేసే అవకాశం గురించి బీజేపీ ఆందోళన చెందుతోంది.దాతల గురించిన సమాచారం సమాచారాన్ని పంచుకోవద్దని మోడీ ప్రభుత్వం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాపై ఒత్తిడి తెచ్చారు.వివరాలను పంచుకోవడానికి జూన్ 30, 2024 వరకు పొడిగించాలని కోరుతూ నిన్న, ఎస్ బి ఐ సుప్రీంకోర్టులో ఒక దరఖాస్తును దాఖలు చేసింది.దేశంలోని అతి పెద్ద పూర్తిగా కంప్యూటరైజ్డ్ బ్యాంక్ ఎలక్టోరల్ బాండ్‌ల గురించి సమాచారాన్ని అందించడానికి ఐదు నెలల సమయం అవసరం లేదు.భాజపా ఆర్థిక అవకతవకలను,నల్లధనం మూలాన్ని దాచిపెట్టేందుకు ఎస్‌బీఐని ఉపయోగించుకుంటున్నారని సూచించింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి,ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు,జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్,కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు,వేముల శ్రీనివాస్, పోతుల శ్రీమాన్,జక్కుల రవీందర్ యాదవ్,చీకటి శారద ఆనంద్, మానస రాం ప్రసాద్,మామిండ్ల రాజయ్య,మాజీ కార్పొరేటర్లు మొహమ్మద్ అబూ బక్కర్,తాడిశెట్టి విద్యాసాగర్,వీరగంటి రవీందర్, సుంచు అశోక్,గుంటి కుమార్, రావుల సదానందం,నసీం జహాన్, నలుబోల సతీష్ జిల్లా మహిళా కాంగ్రెస్ అడక్షురాలు బంక సరళ, గుంటి స్వప్న,జిల్లా ఎస్.సి డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ రామకృష్ణ,బొమ్మతి విక్రం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు,బంక సంపత్ యాదవ్,ఎన్.ఎస్.యు ఐ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ అంకుష్, టి.మానస,మధు,పల్లకొండ సతీష్,తౌటం రవీందర్,వంశీ, బండారి జనార్ధన్ గౌడ్, రహేమున్నిసా బేగం,ఇప్ప శ్రీకాంత్, సిరిల్ లారెన్స్,గరిగే శివ,క్రాంతి భరత్,బొంత సారంగం,ఎర్ర మహేందర్,తాళ్ళపల్లి మేరీ, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రానించాలి

**-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి..**

తరంగాలు/హన్మకొండ ప్రతినిధి:

వివిధ రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను గుర్తుచేస్తూ,అంతర్జాతీయా మహిళా దినోత్సవం జరుపుకుంటామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా గురువారం కిషన్ పుర లో ఉన్న సిటీ డిగ్రీ కాలేజి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని



ప్రారంభించారు. మహిళలు సాధించిన విజయాల గురించి మాట్లాడటమే కాకుండా, హక్కులను గుర్తించి మహిళా సమానత్వం, సాధికారిత, సమాజిక అవగాహన, వీటి సాధన కోసం ఉద్యమించాల్సిన కర్తవ్యాన్ని గుర్తు చేసుకుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపాల్ పులి శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ ఎం. సత్యనారాయణ రెడ్డి, వంగా రాజేందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ ,కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, మాజీ కార్పొరేటర్ వీరగంటి రవీందర్, ఐ ఎన్ టి యు సి 327 రాష్ట్ర కార్యదర్శి ఇనగాల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సక్రమంగా విధులు నిర్వహించాలి.

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**




తరంగాలు /పరకాల:

గురువారం పరకాల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ టి స్వర్ణలత అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా మొదటిసారిగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి వచ్చిన రేవూరి ప్రకాశ్ రెడ్డి ని మండల ప్రజా ప్రతినిధులు అధికారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గ్రామాల వారిగా అభివృద్ధి పనులు ప్రజా సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరము ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశాలు ప్రజా సమస్యల పరిష్కార వేదికలుగా నిలువాలని, రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం చేసి ప్రజా ప్రతినిధులు, అధికారులు బాధ్యతాయుతంగా మసులుకొని ప్రజల అభిమానం చూరగొనాలని అన్నారు. వచ్చే వేసవి దృష్ట్యా గ్రామాలలో ప్రజలు త్రాగునీటి సమస్యను ఎదుర్కోకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని అందుకు అవసరమైన నిధులు తాను ఎస్ డి ఎఫ్ ద్వారా ఇచ్చేందుకు వస్తానని అందుకు అంచనాలు వేసి తనకు ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల జడ్పిటిసి సిలివేరు మొగిలి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠధామానికి రహదారి సౌకర్యాన్ని కల్పించండి




తరంగాలు/పినపాక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండలం, సీతారాంపురం గ్రామం లో వైకుంఠ ధామానికి రహదారి సౌకర్యాన్ని కల్పించాలని గ్రామస్తులు పాత్రికేయుల సమక్షంలో తమ ఆవేదనను వెలబుచ్చారు. మానవ జీవితంలో మరణానంతరం జరిగే ఘట్టాన్ని అర్థవంతంగా ముగించే క్రమంలో బాధిత కుటుంబ సభ్యులు మృతదేహాన్ని తరలించే క్రమంలో కనీస సౌకర్యాలైన రహదారి సౌకర్యాన్ని కల్పించలేని దుస్థితిలో ఉండటం బాధాకరం. గత ప్రభుత్వ హయాంలో మరణం తర్వాత ప్రతి మనిషి తన చివరి మజిలీని సౌకర్యవంతంగా కొనసాగించే క్రమంలో ప్రతి పంచాయతీకి వైకుంఠధామాన్ని కేటాయించడం జరిగింది. ఇదే క్రమంలో సీతారాంపురం గ్రామపంచాయతీకి కేటాయించిన వైకుంఠ ధామానికి రహదారి సౌకర్యం లేకపోవడం దీనిపై స్థానిక అధికారులు దృష్టి సారించకపోవడం బాధాకరం. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తక్షణమే స్పందించి స్థానిక అధికారుల ద్వారా సమాచారాన్ని తెప్పించుకొని సమస్యను పరిష్కరించే దిశగా రహదారి సౌకర్యాన్ని కల్పించాలని గ్రామపంచాయతీ ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

# రెండవ విడత దళిత బంధు లబ్ధిదారులకు వెంటనే న్యాయం చేయాలి..

**-నల్ల బ్యాడ్జీలతో నిరసన..**





తరంగాలు/ పరకాల:

హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో అర్హులైన లబ్ధిదారులకు రెండవ విడత దళిత బంధు డబ్బులను చెల్లించాలంటూ రాష్ట్ర దళిత బందు సాధన సమితి ఆధ్వర్యంలో పరకాల పట్టణకేంద్రంలోని అమరధామం నుండి నల్ల బ్యాడ్జిలతో అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం అందచేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. దళితుల పట్ల అధికార పార్టీ కానీ ప్రతిపక్ష పార్టీలు కానీ చిన్న చూపు చూస్తున్నాయని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రెండవ విడత దళిత బందు లబ్ధి దారుల్లో ఒకరిని అభ్యర్థిగా నిలబెట్టి వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని దక్కించుకుంటామని అన్నారు. వచ్చే ఎన్నికల కోడ్ విడుదల కాకముందే దళిత బందు నిధులు విడుదల చేసి దళితులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు.లేని యెడల రాబోయే ఎన్నికల్లో దళితులకు అన్యాయం చేసిన వారి పరిస్థితులను తారుమారు చేయడం ఖాయమని అన్నారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డిని కలిసి సమస్యను అసెంబ్లీ వద్దకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే రేవూరి కి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం అందజేత



తరంగాలు/ పరకాల:
గురువారం రోజున పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పరకాల ఎమ్మెల్యే రేవుల ప్రకాష్ రెడ్డి కి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ పరకాల బాలుర సాంఘిక సంక్షేమ హాస్టల్ కు స్థలం కేటాయించి సొంత భవనం నిర్మించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం ఏర్పాటు చేయాలని గ్రామాల నుండి వచ్చి చదువుకునే విద్యార్థులకు సరైన సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలని పరకాల లో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా గైడ్ లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులు సిద్ధంగా ఉండాలి

**-జిల్లా యస్.పి చందనా దీప్తి ఐపియస్**







తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి
రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం సిద్ధంగా ఉండాలని, ఎన్నికల నియమావళిని తుచా తప్పకుండా పాటించి ఇన్సిడెంట్ ఫ్రీ గా నిస్పక్షపాతంగా ఎన్నికలు జరిపేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై డియస్పిలు, సి.ఐలు, యస్.హెచ్.ఓ లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతూ ఎస్పీ గారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అధికారులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ,పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు.ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. అలాగే గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడటం తో పాటు సమస్యలు సృష్టించే వారినీ బైండోవర్ చేయాలని తెలిపారు. ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో సమస్యలు సృష్టించే వారు సోషల్ మీడియాలో అసత్య ప్రసారాలు, ఉద్దేశపూర్వకమైన, వ్యక్తిగతంగా రెచ్చగొట్టే విదంగా మెస్సెజే లు పెట్టె వారి పై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. మద్యం, డబ్బు అక్రమ పంపిణీ పై ప్రత్యేక చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తూ, ప్రజల్లో పోలీసు శాఖ పైన పూర్తి నమ్మకం కలిగే విదంగా పని చేయాలని అన్నారు. అనంతరం జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ టి.పరమేష్ గారు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై అధికారులకు కోడ్ అమలులోకి రాగానే పోలీసు అధికారులు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలు, బాధ్యతలు, చేపట్టవలసిన చర్యలపై అధికారులకు పూర్తి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదికారులు విధుల పట్ల ఎన్నికల కోడ్ సమయంలో రాజకీయ పార్టీల ర్యాలీలు, మీటింగుల అనుమతులు, నాయకుల కు ఇచ్చే భద్రతా,పోలింగ్ కేంద్రాల వద్ద న ఎన్నికల ముందు,ఎన్నికల రోజు,ఎన్నికల తరువాత నిర్వర్తించాల్సిన విధులు, వర్నరబుల్ పోలింగ్ కేంద్రాలు మరియు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించే విధానం ,పోలింగ్ కేంద్రాల వద్ద ఏదైనా సమస్య ఏర్పడితే ఎన్నీకల నిబంధనలకు లోబడి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పలు సూచనలు,చెక్ పోస్టుల దగ్గర ఇతర ప్రదేశాలలో తనిఖీలలో విడియో కవరేజ్ చేయటం,క్యాష్ , లిక్కర్ ,ఇతర వస్తువులు పట్టుబడినప్పుడు ఎన్నికల కమీషన్ గైడ్ లైన్స్ ప్రకారం సంభందిత అధికారులు అనుసరించాల్సిన విధివిధానాల పై తగు సూచనల పై శిక్షణా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ బి.రాములు నాయక్, యస్.బి డిఎస్పీ జి.రమేష్,నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, దేవరకొండ డిఎస్పీ గిరి బాబు, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, డి.సి.ఆర్.బి డిఎస్పీ సైదా, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ టి.పరమేష్, సిఐ లు మరియు యస్.ఐ లు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని తుచా తప్పకుండా పాటించాలి

**-సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలి**
**-సమస్యలు సృష్టించే వారినీ బైండోవర్ చేయాలి**
**- సోషల్ మీడియాలో అసత్య ప్రసారాలు చేసేవారిపై నిఘా పెట్టాలి**
**-రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల గైడ్ లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులు సిద్ధంగా ఉండాలి**
**- జిల్లా యస్.పి చందనా దీప్తి ఐపియస్**







తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి : రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం సిద్ధంగా ఉండాలని, ఎన్నికల నియమావళిని తుచా తప్పకుండా పాటించి ఇన్సిడెంట్ ఫ్రీ గా నిస్పక్షపాతంగా ఎన్నికలు జరిపేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై డియస్పిలు, సి.ఐలు, యస్.హెచ్.ఓ లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతూ ఎస్పీ గారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అధికారులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ,పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు.ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. అలాగే గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడటం తో పాటు సమస్యలు సృష్టించే వారినీ బైండోవర్ చేయాలని తెలిపారు. ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో సమస్యలు సృష్టించే వారు సోషల్ మీడియాలో అసత్య ప్రసారాలు, ఉద్దేశపూర్వకమైన, వ్యక్తిగతంగా రెచ్చగొట్టే విదంగా మెస్సెజే లు పెట్టె వారి పై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. మద్యం, డబ్బు అక్రమ పంపిణీ పై ప్రత్యేక చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తూ, ప్రజల్లో పోలీసు శాఖ పైన పూర్తి నమ్మకం కలిగే విదంగా పని చేయాలని అన్నారు. అనంతరం జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ టి.పరమేష్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై అధికారులకు కోడ్ అమలులోకి రాగానే పోలీసు అధికారులు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలు, బాధ్యతలు, చేపట్టవలసిన చర్యలపై అధికారులకు పూర్తి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదికారులు విధుల పట్ల ఎన్నికల కోడ్ సమయంలో రాజకీయ పార్టీల ర్యాలీలు, మీటింగుల అనుమతులు, నాయకుల కు ఇచ్చే భద్రతా,పోలింగ్ కేంద్రాల వద్ద న ఎన్నికల ముందు,ఎన్నికల రోజు,ఎన్నికల తరువాత నిర్వర్తించాల్సిన విధులు, వర్నరబుల్ పోలింగ్ కేంద్రాలు మరియు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించే విధానం ,పోలింగ్ కేంద్రాల వద్ద ఏదైనా సమస్య ఏర్పడితే ఎన్నీకల నిబంధనలకు లోబడి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పలు సూచనలు,చెక్ పోస్టుల దగ్గర ఇతర ప్రదేశాలలో తనిఖీలలో విడియో కవరేజ్ చేయటం,క్యాష్ , లిక్కర్ ,ఇతర వస్తువులు పట్టుబడినప్పుడు ఎన్నికల కమీషన్ గైడ్ లైన్స్ ప్రకారం సంభందిత అధికారులు అనుసరించాల్సిన విధివిధానాల పై తగు సూచనల పై శిక్షణా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ బి.రాములు నాయక్, యస్.బి డిఎస్పీ జి.రమేష్,నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, దేవరకొండ డిఎస్పీ గిరి బాబు, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, డి.సి.ఆర్.బి డిఎస్పీ సైదా, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ టి.పరమేష్, సిఐ లు, యస్.ఐ లు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**-సమాజ పురోగతికి మహిళల పాత్ర ఎనలేనిది-అచ్చ సుదర్శన్ ప్రధానోపాధ్యాయులు**



తరంగాలు /నడికూడ:
నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవంలో భాగంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ సమాజ పురోగతికి మహిళల పాత్ర ఎనలేనిదని, మహిళలు లేనిదే సమాజం లేదని, ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు.మహిళలకు సమాన స్థానం ఇవ్వకపోతే సమాజాభివృద్ధి ఉండదని, మహిళలకు సమాన హక్కుల పై అవగాహన కల్పించడమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముఖ్య ఉద్దేశమని తెలుపుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ అన్నారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న నిగ్గుల శ్రీదేవినీ, పంచాయతీ కార్యదర్శి స్వేతను, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి నందిపాటి సంధ్య, విద్యా వాలంటీర్ పరివెని జ్యోతి, ఎస్ఎంసి చైర్మన్ అమ్మ హారిక, మధ్యాహ్న భోజన నిర్వాహకులు తాళ్లపల్లి సరోజన, అంగన్వాడి ఆయాలు అరుణ, శనిగరం సుశీలను ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం పాఠశాలలో చర్లపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి శ్వేత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు చర్లపల్లి గ్రామ ఎంపీటీసీ నందికొండ సుగుణ చీరలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చైతన్య లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

తరంగాలు / హన్మకొండ ప్రతినిధి
గురువారం రోజు చైతన్య డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయంలో "అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా అధ్యాపక, అధ్యాపకేతర బృందం,విద్యార్థిని లు అనేక కార్యక్రమాలను,ఆట పాటలతో,సాహితి,సాంస్కృతిక కార్యకలాపాలలో ఆనందంగా వేడుకలను నిర్వహించినారు.ఈ కార్యక్రమ ప్రారంభంలో వేదికపైకి ప్రొఫెసర్ బి.ఎస్. అనురాధ,డీన్,ఎకడమిక్ అఫైర్స్, ప్రొఫెసర్ ఎస్.కవిత,డీన్, అడ్మినిస్ట్రేషన్, ప్రొఫెసర్ ఎస్. సుమ, డీన్, అడ్మిషన్స్ వి. పద్మ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ లను ఆహ్వానించినారు. వక్తలు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారని తెలిపినారు. ఈ రోజు మహిళల హక్కులను ప్రోత్సహించడానికి అంకితం చేయబడిందని,



మహిళలు సాధించిన పురోగతిని గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. ఈ దినోత్సవ చరిత్ర 1987 నాటిదని వారి ఓటు హక్కు కోసం పోరాటానికి మహిళల సమూహం మొదటిసారిగా నిర్వహించడం జరిగిందని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డాక్టర్ సి. మమతా రెడ్డి,ప్రముఖ హృద్రోగ చికిత్స ప్రవీణురాలు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ లింగ సమానత్వాన్ని సాధించడం కేవలం మహిళలకే కాకుండా మొత్తం సమాజానికే మేలు చేస్తుందని,దీని వల్ల ఆర్థిక వృద్ధి,అభివృద్ధి మెరుగైన కుటుంబ జీవిత ఫలితాలకు దారితీస్తుందని తెలిపారు.లింగ సమానత్వానికి మనందరి సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. చైతన్య విశ్వవిద్యాలయంలో ఈ మహిళా బృందం నిర్వహించుచున్న అనేక వేడుకలకు తాను పాల్గొనడం చాలా సంతోష దాయకంగా వుందని మమతా రెడ్డి తెలిపారు. ఈ మహిళా దినోత్సవాన్ని మా చైతన్య విశ్వవిద్యాలయ మహిళా బృందం నిర్వహించినందులకు చాలా సంతోషంగా ఉందని కులపతి డాక్టర్ సిహెచ్.వి.పురుషోత్తమ్ రెడ్డి,చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్. సాత్విక రెడ్డి,ఉపకులపతి ప్రొఫెసర్ జి. దామోదర్,రిజిస్ట్రార్,ప్రొఫెసర్ రవీందర్ పేర్కొన్నారు.ఈ వేడుకలు సాయంత్రం వరకు జరిగినాయని ప్రజా సంబంధాల అధికారి గాదె రాంబాబు, పేర్కొన్నారు.

## ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు మూడు నెల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**-నేషనల్ హెల్త్ మిషన్ ఆల్ క్యాడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ ఆధ్వర్యంలో డి.ఎం.అండ్.హెచ్.ఓ.కార్యాలయం ముందు ధర్నా నేషనల్ హెల్త్ మిషన్ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులందరిని ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని అలాగే పెండింగులో ఉన్న 3 నెలల వేతనాలు అనగా డిసెంబర్ ,జనవరి ,ఫిబ్రవరి వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని నేషనల్ హెల్త్ మిషన్ ఆల్ క్యాడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు. డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ఎన్ హెచ్ ఎం స్కీమ్ ఉద్యోగుల ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం నర్సంపేట డిప్యూటీ డి.ఎం.అండ్.హెచ్.ఓ/ డిస్టిక్ ఇమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్.ఐ ప్రకాష్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద ,బడుగు ప్రజలకు సేవ అందించడంలో ఎన్ హెచ్ ఎం స్కీం లో పనిచేస్తున్న ఉద్యోగులు అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారు వీరిని శ్రమదోపిడికి గురిచేస్తున్నారని కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పని చేశారని గుర్తు చేశారు ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలని లేనిపక్షంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు 7 నెల ఏరియర్స్ బకాయిలు





వెంటనే ఇవ్వాలని , ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా 1వ తేదీన వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఏఐటియుసి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు జక్కా రాజా గౌడ్,ఏఐటియుసి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట బిక్షపతి, ఆర్.బి.ఎస్.కే.డాక్టర్స్ దుర్గాప్రసాద్ ,రవీందర్ ,మోహన్ , డైక్ అనిల్ కుమార్ ,అన్వేష్, వరంగల్ జిల్లా అర్బన్ హెల్త్ సెంటర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జన్ను కొర్నేల్ ,స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ నూర సంపత్ కుమార్ ,వరంగల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ ,వరంగల్ జిల్లా మెంబర్స్ విక్టోరియా ,సుమ, ఏఐటియుసి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు యాకూబ్ పాషా,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అభిషేక్,సతీష్ కుమార్,సంతోష్ ,రవికుమార్, కుమారస్వామి,బండి రాజేష్, క్రాంతి,రామనథం,జాన్సన్,గౌస్ పాషా,శ్రీనివాస్,వర్ణ,రజియా,సెకండ్ ఏఎన్ఎంలు చంద్రకళ,రజిని, రజిత,సునీత,పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

**-శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలో ట్రాఫిక్ నిబంధనలు**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని దీనికి సంబందించి వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రకటన చేస్తూ ఇందు మూలంగా సమస్త పౌరులకు,ప్రయాణికులకు తెలియజేయునది ఏమనగా,(నేడు)8 వ తేదీన జరుపుకునే మహా శివరత్రి పర్వదినం సందర్భంగా, పెద్ద సంఖ్య లో భక్తులు శివలింగ ధర్శనం,అభిషేక పూజలకు వేయి స్తంబాల గుడి, హన్మకొండ కు వచ్చి పెద్ద సంఖ్య లో వేచి ఉంటారు కావున భక్తులకు,మిగితా రోడ్డు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండా తేదీ 07-03-2024 అర్ధరాత్రి నుండి తేదీ 09-03-2024 ఉదయం 10:00 వరకు ఈ క్రింద తెలుపబడిన ట్రాఫిక్ నిబందనలు తీసుకోనైనది. ములుగు,పరకాల వైపు నుండి వచ్చే ఆర్టీసీ బస్సులు పెద్దమ్మగడ్డ, కే యూ సి క్రాస్, సిపిఒ, అంబేద్కర్ జంక్షన్ ల మీదుగా హన్మకొండ బస్ స్టాండ్ కు చేరవలేను.హన్మకొండ బస్ స్టాండ్ నుండి ములుగు,కరీంనగర్ వైపు వెళ్ళు బస్సులు ఏసియన్ శ్రీదేవి మాల్, అంబేద్కర్, సి పి ఓ జంక్షన్, కే యూ సి క్రాస్ మీదుగా వెళ్లవలెను.హన్మకొండ బస్ స్టాండ్ నుండి నర్సంపేట్,తొర్రూర్,భద్రాచలం వైపు వెళ్ళు బస్సులు బాలసముద్రం, అదాలత్,హంటర్ రోడ్ మీదుగా వెళ్లవలెను.వరంగల్ బస్ స్టాండ్ నుండి హన్మకొండ వైపు వచ్చు బస్సులు చింతల్ బ్రిడ్జ్,రంగసాయిపేట్, నాయుడు పెట్రోల్ పంప్, ఉరుసుగుట్ట,అదాలత్, బాలసముద్రం మీదుగా బస్టాండ్ చేరుకోవలెను.ములుగు క్రాస్ రోడ్ నుండి హనంకొండ వైపు వెళ్ళు మోటార్ సైకుళు ్ళ,కార్లు,ఆటోలు మరియు ఇతర వాహనాలు అలంకార్, కాపువాడ మీదుగా హనంకొండ బస్ స్టాండ్ వైపు వెళ్లవలెను.హన్మకొండ నుండి వరంగల్ వైపు వెళ్ళే మోటార్ సైకిళ్ళు,కార్లు, ఆటోలు ఇతర వాహనాలు మార్కజీ రోడ్డు,కొత్తూర్ జెండా మీదుగా పెద్దమ్మగడ్డ రోడ్డు ద్వారా వెళ్లవలెను లేదా అమృత జంక్షన్ నుండి యాదవ నగర్ వైపుగా వెళ్ళవలెను. వెయ్యి స్తంభాల గుడి వద్ద ఎటువంటి పార్కింగ్ సదుపాయములు లేనందున ఏ వాహనాన్ని అమృత జంక్షన్ నుండి వెయ్యి స్తంభాల గుడి వరకు,అలంకార్ సర్కిల్ నుండి వెయ్యి స్తంభాల గుడి వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబడవు కావున భక్తులు సాధ్యమైనంత వరకు వాహనములు ఈ పరిసర ప్రాంతాలలో పార్కింగ్ కోసం ప్రయత్నం చేయరాదు ఇష్టారీతిలో పార్కింగ్ చేసి గుడికి వెళితే ఇతరులకు తీవ్రమైన అసౌకర్యం కలుగుతుంది. ఇందుమూలంగా సమస్త ప్రయాణికులకు తెలియ జేయునది ఏమనగా ఇట్టిది ప్రజల సేవార్ధమై ఇచ్చినదిగా భావించి భక్తులందరూ ట్రాఫిక్ పోలీస్ సూచనలు పాటించి పైన తెలిపిన సరియగు ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రాయానించి పోలీసులకు సహకరించ గలరని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# మొండ్రాయి శివాలయ భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలి



తరంగాలు /సంగెం
మొండ్రాయి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్(రెవిన్యూ) సంధ్యా రాణి ని కలిసి గ్రామంలో 1200 సంవత్సారాల క్రితం ఉన్న శివాలయాన్ని పునర్నిర్మాణంలో భాగంగా నిర్మాణ పనులు చేస్తున్న క్రమంలో కమిటీ సభ్యులను కబ్జాదారుడు వీరగోని రమేశ్ దంపతులు, తాల్లపెల్లి యశోద లు ఇష్టం వచ్చినట్లు తిడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని అదనపు కలెక్టర్ కి తమ అవేదన తెలిపారు.త్వరగా శివాలయ భూమిని కబ్జాదారుల నుండి రక్షించి గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన శివాలయ నిర్మానం జరిగేటట్లు ఉత్తర్వులు జారీ చేయాలని కొరారు.. అదనపు కలెక్టర్ సంధ్య రాణి మాట్లాడుతూ త్వరలో మొండ్రాయి గ్రామాన్ని సందర్శించి పూర్తి వివరాలు తెలుసుకొని గుడి నిర్మాణానికి చేపట్టవలసిన చర్యల గురించి నిర్ణయం, కబ్జాదారులపై కఠీన చర్యలు తీసుకుంటానని చెప్పినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ చెవ్వ మొగిలి,ఉపాధ్యక్షులు కడుదురి సంపత్,పరికి యాకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్స్ కక్కెర్ల వీరస్వామి,మడత కేశవులు,ప్రధాన కార్యదర్శి పెండ్లి పురుషోత్తం రెడ్డి, కార్యదర్శి చెవ్వ బాలకృష్ణ,కోశాధికారి పెండ్లి రమేశ్, సహాయ కోశాధికారి కొనకటి కమలాకర్,ప్రచార కార్యదర్శిలు వేల్పుల కుమారస్వామి,పొన్నాల హరీష్,గూడ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# భారతదేశంలో మహిళా సాధికారత సాధించడమే బిజేపి లక్ష్యం

**-భారత ప్రధాని నరేంద్ర మోడీ...,**



తరంగాలు /సంగెం
గీసుకొండ మండల కేంద్రంలోని ఊకల్ హవేలీ దగ్గరిలోని ఎస్ ఎస్ గార్డెన్ నందు పరకాల నియోజకవర్గం స్థాయి నారీ శక్తి వందన్ అభియాన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది మార్చ్ 9న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నారీ శక్తి వందన్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది నరేంద్ర మోడీ మరియు భారత ప్రభుత్వం గత 9 న్నర సంవత్సరాలుగా రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా మహిళల అభ్యున్నతికి మరియు సాధికారతను సాధించడమే లక్ష్యంగా చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాల ను తెలియజేయడాని కి నరేంద్ర మోడీ ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఏర్పాటు చేయబడినటువంటి ఎల్ ఈ డి స్క్రీన్ ద్వారా డ్వాక్రా మహిళా పొదుపు సంఘాలను మహిళా మోర్చా కార్యకర్తలను యువతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పేద ప్రజలకు అందరికీ ఉచిత రేషన్ ప్రతి ఇంటికి ఉచిత గ్యాస్ ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ప్రతి పిల్లలు చదువుకోడానికి మరియు వారి సంరక్షణ కొరకై బేటి బచావో బేటి పడావో తో పాటు సుకన్య సమృద్ధి యోజన మరియు వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి ముద్ర లోన్లు అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ వందరోజుల పథకము మరీ ముఖ్యంగా శాసనసభ మరియు పార్లమెంట్ చట్టసభలలో మహిళల యొక్క సాధికారతే లక్ష్యంగా 33 శాతం రిజర్వేషన్ బిల్లును పాస్ చేసి వారి కి చట్టసభలలో ప్రాతినిధ్యాన్ని పొందే అవకాశం బిజెపి ప్రభుత్వం కల్పించడం జరిగిందని తెలియజేశారు ఈ సందర్భంగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పేసరు విజయ్ చంద్ర రెడ్డి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించి వచ్చిన మహిళా సోదరీమణులకు వివరించడం జరిగింది ఈ సమావేశంలో వరంగల్ జిల్లా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బండారి కళ్యాణి తీసుకున్న మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు కత్తి హేమలత 16 డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు సంధ్య కర్నకంటి రజిత మరియు తీసుకున్న బిజెపి మండల అధ్యక్షులు నిమ్మగడ్డ జాన్ విక్రమ్, మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి 15వ డివిజన్ అధ్యక్షులు బిల్లా రమేష్ పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్ వరంగల్ జిల్లా కార్యదర్శి మోలుగురి శ్రీనివాస్ సీనియర్ నాయకులు ఆకుల వెంకన్న భూక్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు


## భారతదేశంలో మహిళా సాధికారత సాధించడమే బిజేపి లక్ష్యం

**-భారత ప్రధాని నరేంద్ర మోడీ**

తరంగాలు /సంగెం గీసుకొండ మండల కేంద్రంలోని ఊకల్ హవేలీ దగ్గరిలోని ఎస్ ఎస్ గార్డెన్ నందు పరకాల నియోజకవర్గం స్థాయి నారీ శక్తి వందన్ అభియాన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది మార్చ్ 9న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నారీ శక్తి వందన్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది నరేంద్ర మోడీ మరియు భారత ప్రభుత్వం గత 9 న్నర సంవత్సరాలుగా రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా మహిళల అభ్యున్నతికి మరియు సాధికారతను సాధించడమే లక్ష్యంగా చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాల ను తెలియజేయడాని కి నరేంద్ర మోడీ ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఏర్పాటు చేయబడినటువంటి ఎల్ ఈ డి స్క్రీన్ ద్వారా డ్వాక్రా మహిళా పొదుపు సంఘాలను మహిళా మోర్చా కార్యకర్తలను యువతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పేద ప్రజలకు అందరికీ ఉచిత రేషన్ ప్రతి ఇంటికి ఉచిత గ్యాస్ ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ప్రతి పిల్లలు చదువుకోడానికి మరియు వారి సంరక్షణ కొరకై బేటి బచావో బేటి పడావో తో పాటు సుకన్య సమృద్ధి యోజన మరియు వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి ముద్ర లోన్లు అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ వందరోజుల పథకము మరీ ముఖ్యంగా శాసనసభ మరియు పార్లమెంట్ చట్టసభలలో మహిళల యొక్క సాధికారతే లక్ష్యంగా 33 శాతం రిజర్వేషన్ బిల్లును పాస్ చేసి వారి కి చట్టసభలలో ప్రాతినిధ్యాన్ని పొందే అవకాశం బిజెపి ప్రభుత్వం కల్పించడం జరిగిందని తెలియజేశారు ఈ సందర్భంగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పేసరు విజయ్ చంద్ర రెడ్డి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించి వచ్చిన మహిళా సోదరీమణులకు వివరించడం జరిగింది ఈ సమావేశంలో వరంగల్ జిల్లా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బండారి కళ్యాణి తీసుకున్న మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు కత్తి హేమలత 16 డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు సంధ్య కర్నకంటి రజిత మరియు తీసుకున్న బిజెపి మండల అధ్యక్షులు నిమ్మగడ్డ జాన్ విక్రమ్, మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి 15వ డివిజన్ అధ్యక్షులు బిల్లా రమేష్ పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్ వరంగల్ జిల్లా కార్యదర్శి మోలుగురి శ్రీనివాస్ సీనియర్ నాయకులు ఆకుల వెంకన్న భూక్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు


# రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు...



తరంగాలు /భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన అంబేద్కర్ యుజన సంఘం తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కూరెళ్ళ మహేష్ దమళ్ళ సత్యనారాయణ,.నేటి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ పరమ శివుని కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, విద్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ఫౌండర్ ప్రెసిడెంట్ కూరెళ్ల మహేష్ మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యనారాయణ తెలిపినారు.

# జిల్లా ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



తరంగాలు //భద్రాద్రి కొత్తగూడెం //ప్రతినిధి //
నేటి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ పరమ శివుని కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల. జిల్లా ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల.

# సృష్టికి మూలం మహిళ

**-మహిళ లేనిదే సృష్టి లేదు -ప్రతి స్త్రీ దేవుడి ప్రతిరూపం..**
**-మంత్రి కొండా సురేఖ...**






తరంగాలు/హైదరాబాద్:
మరో ప్రాణికి జన్మనివ్వడం ద్వారా సృష్టించే శక్తిని కలిగిన ప్రతి స్త్రీ దేవుడి ప్రతిరూపమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ వుమెన్స్ అసోసియేషన్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) ను పురస్కరించుకొని గురువారం సచివాలయంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు, మహిళా హక్కుల సాధనకై పోరాడుతున్న ప్రతి ఒక్కరికి మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన సచివాలయ మహిళా ఉద్యోగులనుద్దేశించి మంత్రి ప్రసంగించారు. సృష్టికి మూలం మహిళ. మహిళ లేనిదే సృష్టి లేదు. ప్రకృతికి మహిళ వరం లాంటిది. మహిళను భూదేవితో పోలుస్తారు. కూతురుగా, తల్లిగా, చెల్లిగా, భార్యగా ఈ సమాజాన్ని మంచి మార్గంలో నడిపించే శక్తి మహిళలకున్నది. నాటి కాలంలో లాగా నేడు మహిళలపై అంతటి వివక్ష లేదు. ఇప్పుడు పిల్లలకు వారి ఇష్టానుసారంగా వారి జీవితాలను తీర్చిదిద్దుకునే స్వేచ్ఛను కుటుంబం కల్పిస్తున్నది. ఆత్మీయానురాగాలతో మెలిగినప్పుడే పిల్లలు మనతో మనస్ఫూర్తిగా వ్యవహరిస్తారు. వారిలో కాన్ఫిడెన్స్ లెవల్స్ ను పెంచితే జీవితంలో ఏ కష్టం ఎదురైనా ఎదుర్కొని గొప్పగా ఎదుగుతారు. దురలవాట్లకు దూరంగా పిల్లల్ని పెంచాల్సిన బాధ్యత కుటుంబానిదే" అని అన్నారు. ఈ సమాజంలో మహిళలకు సరైన గౌరవం, గుర్తింపు లభించి ఉంటే ప్రపంచ గమనం మరోలా ఉండేదని మంత్రి సురేఖ అన్నారు. శతాబ్దాలుగా అవమానాలు, తిరస్కరణలు, అణచివేతకు గురైనప్పటికీ, మహిళల అన్ని రంగాల్లో తమ ఉనికిని చాటుకుంటూ, స్వయం సాధికారతను సాధిస్తున్న తీరు మహిళా శక్తిని చాటుతున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి హోదాలో ఈ కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని మంత్రి తెలిపారు..

# ప్రతి నియోజకవర్గానికి ఒక వృద్ధాశ్రమం ఏర్పాటుకు చర్యలు

**-నూతన మహిళా వృద్ధాశ్రమం ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీరాజ్ స్రి శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**





తరంగాలు /డోర్నకల్
గురువారం నాడు, జిల్లాలోని శామిర్పెట్ వద్ద కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3.20 ఎకరాల్లో 15 కోట్లతో నిర్మించిన మహిళా వృద్ధాప్య ఆశ్రమాన్ని (రుద్రమ దేవి ఓల్డ్ ఏజ్ హెూం సొసైటీని) రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క గారు అదే విధంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, లక్ష్మి, తదితరులు ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి సుశీలమ్మ విగ్రహాన్ని సీతక్క గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. ప్రతి నియోజకవర్గానికి ఒక వృద్ధాశ్రమాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పెద్దవాళ్ళు పసి పిల్లలతో సమానమని, వారి ఆలన పాలన చుస్కోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఎంతో ఉందన్నారు. వాళ్ళు లేకుంటే మనం లేమని అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకుంటే ఇలాంటి ఆశ్రమాల అవసరం మనకి రాదని అన్నారు. ప్రభుత్వం వృద్ధులకు అండగా ఉంటుందని తెలిపారు. అలాగే నీటిని అందిస్తామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అదే విధంగా మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు. ఈ రుద్రమ దేవి సొసైటీ మనందరికీ ఆదర్శమని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ఆరు గ్యారెంటీలతో రూపకల్పన చేసిందన్నారు. తొలి విడతగా ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణానికి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ లభించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, పాలకుర్తి, శాసనసభ్యులు యశశ్విని రెడ్డి, రాణి రుద్రమ్మ మహిళా సొసైటీ సీఈవో కవిత రెడ్డి, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, వివిధ శాఖల అధికారులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు




## రామ్‌చరణ్ బర్త్‌డే కానుక 23న నాయక్ రీ రిలీజ్‌కు సన్నాహాలు

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్  బర్త్ డే కానుకగా ఆయన నటించిన సూపర్ డూపర్ హిట్ చిత్రం నాయక్ రీ రిలీజ్ కానుంది. రామ్ చరణ్ సరసన అందాల భామలు కాజల్ అగర్వాల్  అమలాపాల్  నటించిన ఈ చిత్రానికి వి.వి.వినాయక్ దర్శకత్వం వహించగా, డి.వి.వి.దానయ్య నిర్మించిన సంగతి తెలిసిందే. దాదాపు పన్నెండేళ్ల క్రితం వచ్చిన ఈ చిత్రం అభిమానులతో పాటు ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. ఈ నేపథ్యంలో ఈ చిత్రం రీ రిలీజ్ అయితే మళ్ళీ చూడాలని ప్రేక్షకాభిమానులు కోరుకుంటున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రముఖ నిర్మాత నట్టి కుమార్ ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సందర్భంగా నట్టి కుమార్ మాట్లాడుతూ, 'మార్చి 27న రామ్ చరణ్  బర్త్ డేని పురస్కరించుకుని, కాస్త ముందుగా మార్చి 23న ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేస్తున్నాం. ఇందులో రామ్ చరణ్ తన పాత్రకు ప్రాణ ప్రతిష్ట చేశారు. హీరోయిన్లు కూడా పోటీ పడి నటించారు. మిగతా పాత్రధారులు కూడా తమ పాత్రలలో ఒదిగిపోయారు. చిత్రంలో అన్ని అంశాలు ఉన్నాయి. కామెడీకి కూడా పెద్ద పీట వేశారు. తమన్ సంగీతాన్ని అందించిన ప్రతీ పాట హైలైట్ గా ఉంటుంది. ఛోటా కె.నాయుడు సినిమాటోగ్రఫీ ఓ ఆకర్షణగా నిలుస్తుంది' అని అన్నారు.



## బాలకృష్ణకు సెట్‌లో కోపం ఎక్కువ దర్శకుడు  రవికుమార్ వ్యాఖ్యలపై అభిమానుల ఆగ్రహం

నందమూరి బాలకృష్ణ, తమిళ దర్శకుడు కెఎస్ రవికుమార్ తో రెండు సినిమాలు వరసగా చేశారు. 2018లో 'జై సింహ' ఆ తరువాత మరుసటి సంవత్సరం అంటే 2019లో 'రూలర్' అనే సినిమాకి పనిచేశారు. ఇప్పుడు రవికుమార్ వార్తల్లో వున్నారు, ఎందుకంటే అతను బాలకృష్ణపై చేసిన కొన్ని వ్యాఖ్యలకు అభిమానులు రవికుమార్ పై ఫైర్ అవుతున్నారు. ఇంతకీ విషయం ఏమిటంటే రవికుమార్ 'గార్డియన్' అనే తమిళ సినిమా మీడియా సమావేశానికి హాజరయి అక్కడ బాలకృష్ణపై చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి, అందుకని బాలకృష్ణ అభిమానులు రవికుమార్ ట్రోల్ చేస్తున్నారు. ఇంతకీ రవికుమార్ బాలకృష్ణ గురించి ఏమ్మన్నారంటే 'షూటింగ్ సమయంలో ఎవరేనా నవ్వితే బాలకృష్ణకి కోపం వస్తుందని, వెంటనే ఆ నవ్విన వ్యక్తిని పిలిచి కొడతారని' చెప్పారు రవి కుమార్. అలా ఒకసారి బాలకృష్ణతో సినిమా చేస్తున్నప్పుడు తన సహాయ దర్శకుడు అయిన శరవణన్ ని ఫ్యాన్ తనవైపు తిప్పమన్నాను అని, అతను అనుకోకుండా ఆ ఫ్యాన్ బాలకృష్ణ వేపు తిప్పాడని, ఆ గాలికి బాలకృష్ణ విగ్ ఒక్కసారిగా కదిలిందని, అది చూసి సహాయ దర్శకుడు వెంటనే నవ్వాడని చెప్పారు రవికుమార్. అతను నవ్వటం చూసి బాలకృష్ణకి వెంటనే కోపం వచ్చిందని, 'ఎందుకు నవ్వుతున్నావ్' అని గట్టిగా అతనిపై అరిచారని, ఎక్కడ సహాయ దర్శకుడిని కొడతాడో అని నేను బాలకృష్ణ దగ్గరికి వెళ్లి సర్ది చెప్పాను అని రవికుమార్ చెప్పుకొచ్చారు. అయినా కూడా బాలకృష్ణ వినలేదు అని, ఆ సహాయ దర్శకుడిపై అరిచి అక్కడనుంచి వెళ్లిపొమ్మని చెప్పారని రవికుమార్ అప్పుడు జరిగిన సంఘటనలను చెపుతూ బాలకృష్ణ గురించి చెప్పుకొచ్చారు. బాలకృష్ణ అభిమానులు రవి కుమార్ చేసిన వ్యాఖ్యలని తప్పుపట్టారు. బాలకృష్ణ వ్యక్తిత్వం తెలిసినవాళ్ళు ఎవరూ అలా మాట్లాడరని, ఎందుకంటే రవికుమార్ కి సినిమాలు ఎవరూ ఇవ్వనటువంటి సమయంలో బాలకృష్ణ పిలిచి మరీ అతనితో రెండు సినిమాలకి దర్శకత్వం ఇప్పించారని, అటువంటి బాలకృష్ణపై రవికుమార్ ఆలా వ్యాఖ్యలు చెయ్యడం తగదని అభిమానులు అంటున్నారు. దర్శకుడు చెప్పినట్లు చేసే నటుడు బాలకృష్ణ అని చాలా సందర్భాల్లో చెప్పి, ఇప్పుడు ఇలా వ్యంగ్యంగా మాట్లాడటం వలన బాలకృష్ణ కంటే అతని అభిమానులమైన మాకు ఇంకా ఎక్కువ కోపం వస్తోందని, రవికుమార్ పై సామాజిక మాధ్యమాల్లో బాలకృష్ణ అ బి, వ ా న ు ల ు విరుచుకుపడుతున్నారు.


## నటులకు ఆత్మగౌరవం ముఖ్యం కంగనా పోస్ట్‌తో మరోమారు మంటలు

నిత్యం ఏదో ఓ వివాదంలో ఉండే కంగనా రనౌత్ మరోసారి వార్తల్లోకెక్కారు. ఈసారి ఇన్‌డైరెక్ట్‌గా తన ఇండస్ట్రీపైన, సెలబ్రిటీలపైనే సెటైర్లు వేసి బాలీవుడ్‌లో మంట లేపింది. ఇప్పుడు ఈ విషయం హిందీ పరిశ్రమతో పాటు సోషల్ మీడియాలోనూ హాట్ టాపిక్‌గా మారింది. ఏ విషయం మనసులో దాచుకోకుండా మోహం మీద కొట్టినట్లు చెప్పే ఈ ముద్దుగుమ్మ తాజాగా నటులకు ఆత్మగౌరవం ముఖ్యమంటూ ఓ పోస్టు పెట్టి అగ్గి రాజేసింది. విషయానికొస్తే.. ఈ మధ్య గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో అంబానీ ఇంట్లో అనంత్, రాధికల ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ మూడు రోజుల పాటు జరిగిన సంగతి తెలిసిందే. ఈ వేడుకలకుదే ,  విదేశాల నుంచి చాలా మంది పెద్ద ప్రముఖులు హాజరైన సంగతి తెలిసిందే. అదేవిధంగా బాలీవుడ్ నుంచి కూడా దాదాపు టాప్ స్టార్స్ హీరో హీరోయిన్స్ అందరు పాల్గొనడమే కాక ఆడి పాడారు. ఆ వీడియోలు కూడా సామాజిక మాధ్యమాల్లో బాగానే వైరల్ అయ్యాయి. అయితే ఈ కార్యక్రమంలో బాలీవుడ్ క్వీన్‌గా పేరు సంపాదించుకున్న కాంట్రవర్సీ క్వీన్ కంగనా రనౌత్ పార్టిసిపేట్ చేయలేదు కానీ పరోక్షంగా ఆ కార్యక్రమంలో పాల్గొన్న వారిపై కామెంట్లు చేసింది. దీంతో ఈ అంశం నార్త్‌లో బాగా చర్చనీయాంశం అవుతోంది. అసలు ఆమె సోషల్‌మీడియాలో పెట్టిన పోస్టు సారాంశం ఏంటంటే.. ప్రతి ఒక్కరికి డబ్బుకంటే ఆత్మగౌరవం ముఖ్యమని నేను నా సెల్ఫ్ రెస్పెక్ట్‌ను చంపుకోలేనంటూ గతంలో లతా మంగేష్కర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పిన మాటలను కంగనా రనౌత్ గుర్తు చేసింది. గతంలో లతా మంగేష్కర్ గారు చెప్పిన మాటలను నేను ఇప్పటికీ తూచా తప్పకుండా పాటిస్తానని, అవతలి వారు ఎంత ధనవంతులైనా వారెంత డబ్బిచ్చినా పెళ్లిళ్లలో పాడనని చెప్పి తను మరణించేంత వరకు ఆ మాట మీదనే ఉందన్నారు. నేను పుట్టి ఈ స్థాయికి వచ్చేంత వరకు కూడా ఆర్థికంగా చాలా ఎదురు దెబ్బలు తిన్నప్పటికీ, అవతలి వాళ్లు కోట్లలో డబ్బు ఇస్తామని చాలా సార్లు ఆఫరిచ్చినా వేరే వాళ్ల వేడుకల్లో డ్యాన్సులు చేయలేదని, చివరకు ఐటమ్ సాంగ్స్ కూడా చేయలేదని కంగనా రనౌత్  స్పష్టం చేశారు.



## విమానంలో ప్రభాస్ ఫొటో తీసిన దిశాపటాని

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కల్కి 2898 ఏడీ'. సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ చిత్రానికి మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తయ్యే స్టోరీతో ఈ మూవీ రానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే కల్కి టీం ప్రస్తుతం ఇటలీలో ఉన్నారు. ఇటలీలోని ఓ ఐలాండ్‌లో ప్రభాస్, దిశాపటానీపై వచ్చే రొమాంటిక్ సాంగ్ తెరకెక్కిస్తున్నారు. ఇక ఆ షూటింగ్ సెట్స్ నుంచి మూవీ టీం, టెక్నికల్ వర్కింగ్ ఫోటోలు కొన్ని వచ్చి ఇప్పటికే వైరల్ అయ్యాయి. తాజాగా చిత్రయూనిట్ మరో ఆసక్తికర ఫోటోని పోస్ట్ చేసింది. ఈ షూటింగ్‌లో భాగంగా..ఫ్లైట్‌లో వెళుతున్న ప్రభాస్‌ను దిశాపటానీ ఫొటో తీసింది. ఇక దిశా ఈ ఫొటో తీస్తున్న సమయంలో తీసిన ఫోటోని కల్కి టీం సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ స్టిల్ నెట్టింట ఫుల్ వైరల్‌గా మారింది.




Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com